## నాలుగేళ్లలో రూ.4..48 లక్షల కోట్ల ఎన్‌పిఎలు రద్దు

గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల్లో రూ.4.48 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దు అయ్యాయి. అప్పులు తీసుకున్న సంస్థలు, వ్యక్తులు వడ్డీ లేదా మూ లధనం చెల్లింపులను నిలిపివేస్తే.. వాటిని పారు బకాయిలు (ఎన్‌పిఎ)లుగా పరిగణిస్తారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభకు ఇచ్చిన సమాచారం ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆర్థిక సంవత్సరం 2021-22 నుంచి 2024-25 మధ్య అత్యధికంగా రూ.80,197 కోట్ల ఎన్‌పిఎలను రద్దు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 68,557 కోట్లతో రెండవ స్థానంలో ఉండగా..


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 13 ఆగస్టు 2025 సంపుటి: 01, సంచిక : 79



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం

- మంత్రి సీతక్క
- హామ్ ప్రాజెక్టును ఆవిష్కరించిన మంత్రులు
- రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించాం
- రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుంది

## ఆధార్ అప్‌డేట్ ఉంటేనే..

# ఫ్రీ జర్నీ!!

- "అమ్మా.. ఆధార్ కార్డ్ అప్‌డేట్ ఉండాలె. లేకుంటే పైసలిచ్చి టికెట్ తీసుకోండి.."
- తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్న మాట
- "ఇయ్యాళ్టికి వదిలేస్తున్నాం.. రేపటికల్లా అప్‌డేట్ చేసుకోండ్రి..
- లేకుంటే మాత్రం ఊకోం." ఇది మరికొందరు కండకర్లు చెబుతున్న మాట.
- ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉండడమే అందుకు ప్రధాన అభ్యంతరం



**సూర్య హైదరాబాద్**

తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆధార్ అప్‌డేట్ ఉంటేనే ఆ ప్రయాణం వర్తిస్తుందని పలువురు కండక్టర్లు తెగేసి చెబుతున్నారు. ఆధార్ కార్డులో ఆంధ్రప్రదేశ్ అని ఉండడమే అందుకు ప్రధాన అభ్యంతరంగా చెబుతున్నారు. మన దేశంలో ఆధార్ కార్డులు జారీ అయ్యాక ఇప్పటిదాకా ఎలాంటి అప్‌డేట్ చేసుకోని వాళ్లు కోట్లలోనే ఉన్నారు. అదే టైంలో.. కేవలం పేర్లు, డేట్ ఆఫ్ బర్త్ మాత్రమే మార్చేసుకున్నవాళ్లు ఉన్నారు. ఈ క్రమంలో తెలంగాణ ఉమ్మడి జిల్లాల పేరుమీదే.. ఏపీ రాష్ట్రం అలాగే ఉండిపోతూ వచ్చింది. అయితే తెలంగాణలో ఫ్రీ జర్నీ అమలై ఏడాదిన్నర పైనే అవుతోంది. ఈ క్రమంలో ఆధార్ అప్‌డేట్ - మిగతా3లో




## సీబీఐకి వామనరావు హత్య కేసు

- లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు
- తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు.
- లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలి
- పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశం




## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

- "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి
- ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు
- దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం"

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు



- యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదు
- పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలి
- ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు వెల్లడి



## 'గణాంకాలతో సిద్ధంగా ఉండండి'

- ఎన్నికల సంఘానికి సుప్రీం సూచన
- బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే.
- బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది.
- అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలి

# అప్రమత్తంగా ఉండాలి

- తెలంగాణలో భారీ వర్షాలు.. అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు: సీఎం రేవంత్
- "ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి
- భారీ వర్షాలు పడే జిల్లాలకు సిబ్బందిని ముందుగానే పంపించాలి
- రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను ప్రత్యేకంగా నియమించాలి



**సూర్య హైదరాబాద్**

తెలంగాణలో భారీ వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఇన్‌ఛార్జ్ మంత్రులు, అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మూడు రోజుల పాటు అన్ని శాఖల ఉద్యోగులకు సెలవులు రద్దు చేయాలని సీఎం ఆదేశించారు. ఆకస్మిక వరదలు వస్తే ఎయిర్‌లిఫ్టింగ్‌కు హెలికాప్టర్లు సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. "ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలి. భారీ వర్షాలు పడే జిల్లాలకు సిబ్బందిని ముందుగానే పంపించాలి. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ - మిగతా3లో



## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

- దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయి
- 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయి
- ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం
- ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలి

**సూర్య ఢిల్లీ**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగం సీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్షక అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల - మిగతా3లో



## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

- వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నాం
- భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించింది
- దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు




- ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ
- దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని,
- కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉంది
- ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నాం

## బీసీ గర్జన సభ మరోసారి వాయిదా

- భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటన
- భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా
- ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించింది




**సూర్య హైదరాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కథన భేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో కరీంనగర్ వేదికగా నిర్వహించ తలపెట్టిన ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు - మిగతా3లో

# 'గణాంకాలతో సిద్ధంగా ఉండండి'

**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారుబీ గతంలో నమోదైన మరణాల సంఖ్యబీ ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం



చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే. అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

# సీబీఐకి వామనరావు హత్య కేసు

**న్యూఢిల్లీ :** గట్టు వామన రావు దంపతుల కేసు విచారణ జరిపిన సుప్రీంకోర్టులో కీలక తీర్పు వెలువరించింది. లాయర్ గట్టు వామనరావు దంపతుల కేసును సిబిఐ కి బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు. తన కొడుకు, కోడళ్ళ హత్య కేసును సిబిఐకి బదిలీ చేయాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు గట్టు కిషన్ రావు. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ఎస్ కే సింగ్ ల ధర్మాసనం కేసు విచారణ జరిపింది. గట్టు కిషన్ రావు తరఫున సీనియర్ అడ్వకేట్ మేనక గురుస్వామి, చంద్రకాంత్ లు వాదనలు వినిపించారు. లాయర్ దంపతుల హత్య కేసును తిరిగి విచారణ జరపాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. అదే సమయంలో పిటిషనర్ గట్టు కిషన్ రావుకు భద్రత కల్పించాలని పోలీసులను ఆదేశించింది. ఫిబ్రవరి 17 ,2021లో వామన్ రావు దంపతులు నడిరోడ్డు పై హత్యకు గురయ్యారు. పెద్దపల్లి జిల్లాలో కారులో వెళ్తుండగా కొందరు దుండగులు గట్టు వామన్ రావు దంపతులను అడ్డగించి అంతా చూస్తుండగానే నడిరోడ్డుపై దారుణంగా హత్య చేశారు. ఈ కేసును సిబిఐ కి అప్పగించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. పెద్దపల్లి జిల్లా కలవచర్ల వద్ద హైకోర్టు న్యాయవాదులు వామనరావు, నాగమణిలను దుండగులు నాలుగేళ్ల కిందట దారుణహత్య కావడంతో ఆ సమయంలో దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ హత్యకు సంబంధించి పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. లాయర్ గట్టు వామనరావు దంపతులు తమ హత్యకు కొన్ని రోజుల ముందే తమకు ప్రాణహాని ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు లేఖ ద్వారా తెలియజేశారు. అప్పటినుంచి వారిపై బెదిరింపులు, ఒత్తిడి కొనసాగింది. శీలం రంగయ్య లాకప్ డెత్ కేసులో లాయర్ వామనరావు, నాగమణి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆ కేసును వాపస్ తీసుకోవాలని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు వారిని




బెదిరించారు.అంతేగాక, రామగుండం సీపీ సత్యనారాయణతో లాయర్ వామనరావు దంపతులకు వాగ్వాదం జరిగినట్లు సమాచారం. అదే సమయంలో అప్పటి పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుపై వామనరావు పలు కేసులు వాదిస్తూ ఉండటం ఏకంగా దంపతుల హత్యకు ప్రధాన కారణమై ఉండొచ్చన్న ఆరోపణలు ఉన్నాయి. ఆపై వామనరావు మరణించేముందు చివరిక్షణంలో ఇచ్చిన వాంగ్మూలంలో, తనపై కుంట శ్రీను దాడి చేశాడని వెల్లడించారు. కుంట శ్రీను ఆ సమయంలో మంథని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ కేసులో ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారని రామగుండం సీపీ తెలిపారు. కానీ ఆ కేసులో నిందితులను సకాలంలో అరెస్ట్ త్వరితగతిన విచారణ జరపలేదని విమర్శలు వచ్చాయి.లాయర్ వామనరావు దంపతుల హత్యపై హైకోర్టు న్యాయవాదులు ఆ సమయంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సుపారీ హత్యేనని ఆరోపించారు, హైకోర్టు సిట్టింగ్ జడ్జి ఆధ్వర్యంలో విచారణ జరిపించాలని సైతం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ప్రాణహాని ఉందని తెలిపిన వ్యక్తిని ప్రభుత్వం ఎందుకు భద్రత కల్పించలేదని ప్రశ్నించింది

## వీధికుక్కలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

# సీజేఐకి బాలీవుడ్ నటుడి రిక్వెస్ట్

**ఢిల్లీ** ఎన్‌సీఆర్ పరిధిలోని వీధికుక్కలను షెల్టర్ హోమ్స్‌కు పంపాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. పలువురు బాలీవుడ్ ప్రముఖులు నిర్ణయంపై బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. వీధికుక్కల అంశంపై ఆదేశాలను సవరించాలని కోరుతూ బాలీవుడ్ హీరో జాన్ అబ్రహం మంగళవారం సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌కి లేఖ రాశారు. అదే సమయంలో వరుణ్ ధావన్, జాన్వీ కపూర్ సైతం కోర్టు నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెటా డైరెక్టర్‌గా ఉన్న జాన్ అబ్రహం కుక్కలన్నీ వీధికుక్కలు కావని.. సమాజంలో భాగమని, వాటిని చాలామంద్రి ప్రేమిస్తారన్నారు. వాటిని చాలామంది, ముఖ్యంగా ఢిల్లీ వాసులు ప్రేమించే కమ్యూనిటీ కుక్కలుగా అంగీకరిస్తారని ఆశిస్తున్నట్లు లేఖలో జాన్ పేర్కొన్నారు. కోర్టు తాజా ఉత్తర్వులు.. జంతు జనన నియంత్రణ నియమాలు-2023, ఈ అంశంపై సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన నిర్ణయాలకు విరుద్ధంగా పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో వీధికుక్కలను తొలగించడం వల్ల సమస్య పరిష్కారం కాదని.. ఈ నిర్ణయాన్ని సమీక్షించి, సవరించాలని కోరారు. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్, నటుడు వరుణ్ ధావన్ సుప్రీం ఉత్తర్వులు అన్యాయంగా పేర్కొంటూ సోషల్ మీడియా వేదికగా అసంతృప్తిని వ్యక్తం చేశారు. జాన్వీ తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీని షేర్ చేసింది. వీధికుక్కలు సమాజంలో భాగంగా పేర్కొన్నారు. ప్రతిరోజూ ఉదయం టీ స్టాల్ బయట బిస్కెట్ల కోసం వేచి ఉండే, రాత్రంతా దుకాణాలకు కాపలాగా ఉండే.. పిల్లలు పాఠశాల నుంచి వచ్చే సమయంలో తోకలు ఊపుతూ స్వాగతించే ఈ కుక్కలేనని పేర్కొన్నారు. ప్రతి సమస్యకు పరిష్కారం జైలు శిక్ష కాదని.. వీధికుక్కలను షెల్టర్‌లలో



ఉంచడం ఆచరణాత్మక పరిష్కారం కాదని.. నైతికమైంది కాదని పేర్కొన్నారు. బదులుగా పెద్ద ఎత్తున స్టెరిలైజేషన్, టీకాలు వేయడం, క్యూనిటీ ఫీడింగ్ జోన్‌లు, అడాప్టింగ్ క్యాంపెన్ వంటి చర్యలు తీసుకోవాలని కోరింది. వరుణ్ ధావన్ ఇన్‌స్టా సోర్టీలో సుప్రీం నిర్ణయాన్ని వ్యతిరేకించాడు. వరుణ్ చాలా సంవత్సరాలు పలు జంతువులను పెంచుకుంటున్నాడు. గతంలోనూ జంతువుల హక్కుల కోసం గళం విప్పాడు. రవీనా టాండన్ సుప్రీం నిర్ణయంపై స్పందించింది. స్థానిక సంస్థలు టీకాలు వేయడం, స్టెరిలైజేషన్ క్యాంపెన్ సరిగ్గా చేసి ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదని పేర్కొన్నారు. ప్రజల భద్రత, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులపై కుక్కల దాడుల ఘటనపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం వీధికుక్కలను షెల్టర్ హోమ్స్‌కు తరలించాలని.. తరలింపును అడ్డుకునే సంస్థలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ కుక్కలకు స్టెరిలైజేషన్, టీకాలు వేయాలని కూడా కోర్టు ఆదేశించింది. కుక్క కాట్లు, రేబిస్ మరణాలు పెరిగిన నేపథ్యంలో సుప్రీంకోర్టు కేసును సుమోటోగా తీసుకొని విచారించిన కోర్టు.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ పిల్లలు, శిశువుల భద్రత అత్యంత కీలకమైందని.. కొందరు తమను తాము జంతు ప్రేమికులుగా పిలుచుకున్నంత మాత్రాన వారి భద్రతను ప్రమాదంలో పడేయలేమన్నారు. ఈ వ్యాఖ్యలపై పలువురు జంతు ప్రేమికులు, సంస్థలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగింపు

న్యూఢిల్లీ : అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు.అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం "అన్యాయమైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి" అని అభివర్ణించింది. "భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం" అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు 2025 మార్చిలో ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు ఐదు విడతల చర్చలు జరగ్గా, చివరిసారిగా జూలై 14 నుంచి 18 వరకు వాషింగ్టన్‌లో సమావేశమయ్యారు.

## దేశంలో 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై

**న్యూఢిల్లీ :** రైల్వే ప్రయాణికు లకు భారతీయ రైల్వే శుభవార్త అందించింది. కేంద్ర ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' కార్యక్ర మాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో దేశవ్యాప్తం గా 6,115 రైల్వే స్టేషన్లలో ఉచిత వైఫై సేవలను అందుబా టులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ నెల 8న రాజ్యసభలో అధికారికంగా వెల్లడించారు. రాజ్యసభ ఎంపీ స్వాతి మాలివాల్ అడిగిన ప్రశ్నకు మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వకంగా సమాధానమి చ్చారు. "దేశంలోని దాదాపు అన్ని రైల్వే స్టేషన్లలో టెలికాం సంస్థలు 4జీ/5జీ సేవలను అందిస్తున్నాయి. ప్రయాణికులు ఈ నెట్‌వర్క్‌లను డేటా కనెక్టివిటీ కోసం ఉపయోగించుకుంటున్నారు. దీనికి అదనంగా, ప్రయాణికుల సౌకర్యార్థం 6,115 స్టేషన్లలో ఉచిత వైఫై సౌకర్యాన్ని కూడా కల్పించాం" అని ఆయన తన ప్రకటనలో స్పష్టం చేశారు. రైల్‌టెల్ సంస్థ ఆధ్వర్యంలో 'రైల్‌వైర్' పేరుతో ఈ ఉచిత వైఫై సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైఫై సేవలు అందుబాటులో ఉన్న ప్రధాన స్టేషన్ల జాబితాలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లు కూడా ఉన్నాయి. వీటితో పాటు న్యూఢిల్లీ, ముంబై సెంట్రల్, చెన్నై సెంట్రల్, హౌరా, బెంగళూరు (యశ్వంత్‌పుర్), అహ్మదాబాద్, భోపాల్, పుణె, భువనేశ్వర్, అమృత్‌సర్, ఎర్నాకుళం, ప్రయాగ్‌రాజ్ వంటి అనేక నగరాల్లోని స్టేషన్లలో కూడా ఈ సౌకర్యం కల్పించారు.ప్రయాణికులు తమ స్మార్ట్‌ఫోన్లలో వైఫై ఆప్షన్ ద్వారా 'రైల్‌వైర్' నెట్‌వర్క్‌ను ఎంచుకుని, తమ మొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. అనంతరం ఫోన్‌కు వచ్చే ఓటీపీ (ూుఖ)ని ఎంటర్ చేయడం ద్వారా ఉచిత ఇంటర్నెట్‌ను ఉపయోగించుకోవచ్చు. ఈ సేవలతో ప్రయాణికులు స్టేషన్ ప్రాంగణంలో ఉన్నప్పుడు ఆన్‌లైన్ పనులు చేసుకోవడానికి, వీడియోలు చూడటానికి వీలు కలుగుతుంది.

## ఓవైపు యుద్ధ హెచ్చరికలు.. మరోవైపు నీటి కోసం అభ్యర్థనలు

**ఇస్లామాబాద్:** భారత్‌పై పాక్ ఉగ్రవాదులు దాడుల నేపథ్యంలో పాకిస్థాన్‌కు సింధూ జలాలను ఆపేస్తూ.. భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీనిపై ఓ వైపు పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మాజీ మంత్రి బిలావల్ భుట్టో బెదిరింపులకు పాల్పడుతుండగా.. మరోవైపు తమకు నీటిని విడుదల చేయాలని ఆ దేశ విదేశాంగ శాఖ భారత్‌ను వేడుకుంటోంది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాక్‌కు నిలిపివేసిన



సింధూ జలాల సరఫరాను తిరిగి పునరుద్ధరించాలని ఆ దేశ విదేశాంగ శాఖ తాజాగా న్యూదిల్లీని కోరింది. ఈ ఒప్పందాన్ని నమ్మకంగా, న్యాయబద్ధంగా కొనసాగించాలని కోరుతున్నట్లు తెలిపింది. మరోవైపు పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ భారత్‌పై అణు హెచ్చరికలు చేస్తూ.. నోరు పారేసుకుంటున్నారు. 'భారత్ అనేది హైవేపై వస్తున్న ఒక మెర్సిడెస్ కారులాంటిది. కానీ.. పాకిస్థాన్ మాత్రం కంకరతో నిండిన ఓ డంప్ లారీలాంటిది. ఒకవేళ కారు వచ్చి లారీని ఢీకొంటే ఎవరికి నష్టం?" అని మునీర్ తన ప్రసంగంలో పేర్కొన్నట్లు జాతీయ మీడియాలో సోమవారం కథనాలు వచ్చాయి. ఆ దేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి బిలావల్ భుట్టో సైతం భారత్‌పై పిరికిపంద ప్రేలాపనలు చేశారు. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత కొనసాగితే.. యుద్ధం గురించి ఆలోచించడం తప్ప మరో మార్గం లేదని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారు. ఈ నేపథ్యంలో నీటిని విడుదల చేయాలని భారత్‌ను, పాక్ విదేశాంగ శాఖ అభ్యర్థించడం గమనార్హం. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేయడంతో దాయాది దేశానికి నీటి కష్టాలు తీవ్రమయ్యాయి. జలాశయాల్లో నీటిమట్టం దారుణంగా పడిపోయింది. ఇక వాటినుంచి నీటిని తీసుకోలేని స్థితి ఎదురవుతోంది. గతేడాదితో పోలిస్తే సింధు బేసిన్‌లో నీటి ప్రవాహం 15 శాతం తగ్గింది. వేసవిలో పంటలు ఎండి కష్టాల్లో పడిన రైతులకు ఖరీఫ్‌లో మరిన్ని కష్టాలు తప్పవని నిపుణులు చెబుతున్నారు. భారత్ నిర్ణయంతో 21 శాతం నీటి కొరత ఏర్పడుతుందని పాక్ అంచనా వేసింది. అయితే ఉగ్రవాదంపై పాక్ తీరు మారే వరకూ ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని భారత్ ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది.

## ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు

కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ రహదారి అభివృద్ధికి నూతన శకం




హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నాక్ ఆడిటోరియంలో హామ్ ప్రాజెక్టు రహదారులపై కీలక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డా. ధనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. రోడ్లు-భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, చీఫ్ సెక్రటరీ కె. రామకృష్ణా రావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు-భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయ, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఔ. శ్రీధర్, ఈఎన్సీలు, సీఈలు, ఇంజనీర్లు, బ్యాంకర్లు, కాంట్రాక్టర్లు, వర్క్ ఏజెన్సీలు పాల్గొన్నారు. మంత్రులు జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి హామ్ ప్రాజెక్టు విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖ ల్లో ఒక్కో శాఖలో 17 ప్యాకేజీల చొప్పున మొదటి విడతలో 13730 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించనున్నారు. ఈ ప్యాకేజీ కు సంబంధించిన సమగ్ర వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు.హామ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తెలంగాణలో రహదారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు హామ్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రోడ్లు-భవనాల శాఖ, పంచాయతీరాజ్ శాఖ సంయుక్తంగా ఈ విధానాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు. రహదారులు బాగుంటేనే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని, పరిశ్రమలు, పెట్టుబడులు ఆకర్షితమవుతాయని, అభివృద్ధి ఫలాలు ప్రజలకు సులభంగా చేరుతాయని ఆమె స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆధునిక రహదారి సౌకర్యాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. వేగంగా, నాణ్యమైన రహదారులు నిర్మించేందుకు హామ్ విధానాన్ని అవలంబిస్తున్నామని, పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే ఈ విధానానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు.హామ్ విధానంలో నిర్మించబోయే రహదారుల నిర్మాణ ఖర్చులో 40 శాతం ప్రభుత్వమే భరిస్తుందని, మిగిలిన మొత్తాన్ని కాంట్రాక్టర్లు సమీకరించుకోవాలని సీతక్క వివరించారు. ప్రభుత్వానికి, ప్రజలకు ఎలాంటి అదనపు భారం లేకుండా తక్కువ సమయంలోనే వేల కిలోమీటర్ల రహదారులను నిర్మించబోతున్నామని తెలిపారు. నిర్మాణం పూర్తయిన తర్వాత 15 సంవత్సరాల పాటు నిర్వహణ బాధ్యత సైతం కాంట్రాక్టర్లే చేపడతారని వెల్లడించారు. హామ్ విధానంలో పనులు చేపట్టే ఏజెన్సీలు, బ్యాంకులు, కాంట్రాక్టర్లకు ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రహదారి వ్యవస్థ బలోపేతానికి హామ్ విధానం ఎంతో దోహదపడుతుందని పేర్కొంటూ, ఈ రాష్ట్రంలో రాజధాని నుంచి చివరి గ్రామం వరకు ఆధునిక రహదారులు వేయడం లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు.మారుమూల గూడెంలు, తండాలు, పల్లెలకు రహదారి వ్యవస్థను బలోపేతం చేసేందుకు హామ్ ప్రాజెక్టుతో శ్రీకారం చుట్టామని, దేశానికి ఆదర్శవంతమైన రహదారి వ్యవస్థను నిర్మించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రజా ప్రభుత్వ సంకల్పమని సీతక్క అన్నారు. ఈ సంకల్పాన్ని సాకారం చేసేందుకు అందరి సహకారం అవసరమని ఆమె ఆకాంక్షించారు.

# సమాధులపైనే చెత్త పడేస్తున్నారు...


**అదిలాబాద్ :** శ్మశాన వాటికలు, డంపు యార్డులుగా మారిన దృష్టాంతం ఎక్కడా కనిపించదూ. స్మశాన వాటికలో ఎక్కడైనా సమాధులే ఉంటాయి. కానీ బెల్లంపల్లిలో మాత్రం శ్మశాన వాటికలో సమాధులతో పాటుగా చెత్త కుప్పలూ ఉండ డం రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీలో ఎరుగం. ఈ విచిత్ర పరిస్థితి బెల్లంపల్లి బల్దియాలో మాత్రమే తాండవిస్తోంది.మంచిర్యాల జిల్లా రెండవశ్రేణి గ్రేడ్ బెల్లంపల్లి మున్సిపాలిటీకి డంపుయార్డు కష్టాలు వీడటం లేదు. డంపుయార్డు సౌక ర్యం లేక ఎక్కడబడితే అక్కడ చెత్తను పడేస్తున్నారు. ఈ పని చేసేది ప్రజలు కాదు... అధికారుల ఆదేశం మేరకు సాక్షాత్తు మున్సిపల్ పారిశుద్ధ సిబ్బంది చేయడం గమ నార్హం. ఇలా పారిశుధ్య సిబ్బంది వ్యవహరించడానికి ప్రధాన కారణం డంపు యార్డు లేకపోవడమే.కాగా మున్సిపల్ అధికారుల్లో చిత్తశుద్ధి లోపించడమే ఇందుకు ప్రధాన కారణం అన్న విమర్శలు వారిపై ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన బెల్లంపల్లి మున్సిపాలిటీలో డంపు యార్డు లేకపోవడం మరీ విడ్డూరంగా ఉందని పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో 34 వార్డులు ఉన్నాయి. కాగా వార్డుల రీత్యా మున్సిపాలిటీ గరిష్ట స్థాయిని సూచిస్తోంది.డంప్ యార్డుపై పురపాలక మండలకి ఏమాత్రం పట్టింపు కనిపించడం లేదన్న విమర్శలు సర్వత్రావ్యక్తం మవుతున్నాయి. పట్టణంలోని 34 వార్డుల్లోనూ సేకరించిన చెత్తను ఎక్కడ డంపు చేయాలో అర్థం కాని పరిస్థితిలో పారిశుద్ధ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. నిత్యం విధి నిర్వహణలో పారిశు ధ్య కార్మికులు చెత్తను ఎక్కడ వేయాలో అర్థం కాని ఆగమ్యగోచారంలో పనిచేస్తున్నారు.చేసేదేమీలేక ప్రతినిత్యం చెత్తను పట్టణ శివారులో డంపు చేసి కార్మికులు ఊపిరి పీల్చుకునే పరిస్థితిలో ఉన్నారు. సేకరించిన చెత్తను పడేయడానికి కార్మికులు అష్ట కష్టాలు పడుతున్నారు.డంపు యార్డు సౌలభ్యం కొరవడి చెత్తను శ్మశాన వాటికల్లో పడేస్తున్నారు. కుప్పలు తెప్పలుగా చెత్తకుప్పలతో శ్మశాన వాటికలు కనుమరుగవుతున్నాయి. సమాధుల మీదనే చెత్తను పడేస్తున్నారు. ఇంక్లైన్ బస్తీ, కన్నాలబస్తీ, మార్కెట్ యార్డ్ వెనుకాల శ్మశాన వాటికలను ఇప్పటికే చెత్తతో నింపేశారు.పట్టణంలో ఇప్పటి వరకు అన్ని స్మశాన వాటికలు చెత్త కుప్పలతో నిండిపోయాయి. ఇక మిగిలింది గోల్ బంగ్లా శ్మశాన వాటికను అధికారులు గుత్త పట్టారు. పట్టణంలో సేకరించిన యావత్తు చెత్తను ట్రాలీలతో ఈ శ్మశాన వాటికలోనే డంపింగ్ చేస్తున్నారు. చెత్త కుప్ప లు పేరుకొని వర్షానికి తడిసి తీవ్ర దుర్గంధాన్ని వెదజల్లుతున్నది. గురజాలకు వెళ్లే ప్రధాన రహదారి పక్కనే చెత్తను డంపు చేసిన




చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయి.రహదారి గుండా ప్రజలు దుర్వాసనను తట్టుకోలేక ముక్కు మూసుకొని వెళ్లే పరిస్థితి నెలకొంది. అధికారుల అనాలోచితం డంప్ యార్డుకు పరిష్కారం దొరకక ప్రజలకు శాపంగా మారింది. శాశ్వత పరిష్కారం వైపు అధికారులు దృష్టి పెట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి. 1987 మున్సిపల్ ఆవిర్భా వం తదనంతరం డంప్ యార్డును బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల శివారులో ఏర్పాటు చేశారు.ఈ డంప్ యార్డులో చెత్తను కాల్చివేయడంతో తద్వారా వచ్చే పొగ సమీపం లో ఉన్న కన్నాల బస్తి, మధునన్న నగర్, ఇందిరమ్మ కాలనీ, కొత్త బస్టాండ్ ఏరియా ప్రజలను ఊపిరి సలపనివ్వలేదు. అనునిత్యం పొగ మేఘాలు కాలనీలను కమ్మేసి నరకాన్ని చూపించాయి. పిల్లలు, వృద్ధులకి ప్రాణ సంకటంగా మారింది. డంపు యార్డును ఎత్తివేయాలని ప్రజలు ఆందోళనకు దిగారు. కన్నా ల బస్తి, మధునన్ననగర్, కొత్త బస్టాండ్ ప్రజ లు దినమొక గండంగా కాలం వెళ్లి తీశారు. ప్రజలు అనారోగ్యానికి గురయ్యారు. ప్రజల ఒత్తిడి మేరకు డంపు యార్డును అధికారు లు ఎత్తివేయక తప్పలేదు. ఇక అప్పటినుంచి డంప్ యార్డ్ కు అనువైన స్థలం దొరకలేదనే వంకతో కాలయాపన అవుతూనే ఉంది.అధికారుల చిత్తశుద్ధిలేమి, నిర్లక్ష్యం వెరసి బెల్లంపల్లిలో డంపు యార్డుకి ముహూర్తం రావడం లేదు. డంపు యార్డు ఏర్పాటుపై చిత్తశుద్ధి కనపరచాలని ప్రజలు కోరుతున్నా రు. బెల్లంపల్లి శివారులో విశాలమైన ప్రభు త్వ స్థలాలు కోకోలుగా ఉన్నాయి. అధికారులకు డంపు యార్డుపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇట్టే ఫలించక మానదు. ఇకనైనా అధికారులు జాప్యం చేయకుం డా ప్రజలకు ఇబ్బంది కలగకుండా అనువైన స్థలంలో డబ్బు యార్డు ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. సమాధుల్లో చెత్త కుప్ప లు నింపివేసి చేతులు దులుపుకోవడం అటుంచితే తమ జ్ఞాపక చిహ్నాలను చెత్త కుప్పలతో నింపేసి అవమానించినట్టుగా స్థానిక ప్రజలు భావిస్తున్నారు.ఈ విషయా న్ని అధికారులు పరిగణంలోకి తీసుకోవాల్సింది ఉంది. ఇప్పటివరకు వారి మనో భా వాలను గాయపరచిన విషయాన్ని మున్సిపల్ అధికారులు తమను తాము పరిశీలించుకోవాలి. ప్రజల పట్ల వారి మనో భావాల ను గౌరవించడం అధికారుల ప్రధాన విధిలో ముఖ్యమైనదిగా పలువురు వారికి గుర్తు చేస్తున్నారు

# కొంప ముంచుతున్న డేటింగ్ యాప్స్

**హైదరాబాద్ :** ప్రస్తుతం డేటింగ్ యాప్‌లు ఎక్కువగా ఉంటున్నాయి. ఇందులో తెలియని వ్యక్తులతో డేటింగ్ చేస్తుంటారు. చివరకు ఇదే కొంపముంచుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎల్‌జీబీటీ డేటింగ్ యాప్ ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ 65 ఏళ్ల వ్యక్తి ఓ యువకుడితో మాట్లాడాడు. మొదట్లో చాటింగ్ చేసుకునే వారు. ఆ తర్వాత ఓ హోటల్‌లో ఇద్దరు కలిశారు. వీరిద్దరూ కలిసి నగ్నంగా ఉన్న సమయంలో మరో ఇద్దరు వ్యక్తులు వీరి ఫొటోలు తీసి బెదిరించారు. 65 ఏళ్ల వ్యక్తి నుంచి డబ్బులు వసూలు చేశారు. ఎన్ని సార్లు ఇచ్చినా మళ్లీ అడగడంతో ఆ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేశారుప్రస్తుతం హైదరాబాద్‌లో ఇలాంటి కేసులు పెరుగుతున్నాయి. ఇలాంటి డేటింగ్ యాప్‌లో కలిసి మోసం చేస్తున్నారు. ఎక్కువగా స్వలింగసంపర్కుల మధ్య ఇలాంటివి జరుగుతున్నాయి. సాధారణంగా ఈ ఎల్‌జీబీటీ యాప్స్‌లో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్స్ ఉంటారు. ఇందులో ఎవరైతే ధనికులు ఉంటారో వారినే టార్గెట్ చేసి మోసం చేస్తున్నారు. వీరికి ఈ యాప్స్ ద్వారా దగ్గర అయ్యి ముగ్గులోకి దించుతున్నారు. ఆ తర్వాత వారిని హోటల్స్, ఫామ్ హౌస్‌లకు పిలిచి మత్తులోకి దించి నగ్న ఫొటోలు తీస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌కి చెందిన మరో డాక్టర్‌కు కూడా ఇలానే జరిగింది. ఒక యాప్‌లో పరిచయమైన వ్యక్తితో చాటింగ్ చేశాడు. ఆ తర్వాత ఆ వ్యక్తి పిలవగానే ఒక ఫామ్‌హౌస్‌కు వెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం తాగారు.మద్యం మత్తులో ఉన్నప్పుడు, ఆ వ్యక్తి డాక్టర్ నగ్న ఫోటోలు తీశాడు. ఈ విషయం తెలియని డాక్టర్ అక్కడి నుంచి తిరిగి వచ్చాడు. కానీ కొన్ని రోజుల తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు డాక్టర్ నగ్న ఫోటోలను వాట్సాప్‌లో పంపి, బ్లాక్‌మెయిల్ చేయడం




మొదలుపెట్టారు. భయపడిన డాక్టర్ మోసగాళ్లు అడిగిన డబ్బులు ఇచ్చారు. ఇలాంటి కేసులు ఎక్కువగా రావడంతో పోలీసులు వీరిపై నిఘా పెట్టారు. డేటింగ్స్, ట్రాన్స్ వారిని గుర్తిస్తున్నారు. మోసం చేసేవారు ముందుగా ఎల్‌జీబీటీ యాప్స్‌లో సభ్యత్వం తీసుకుంటారు. ఆ తర్వాత పలుకుబడి, డబ్బులు ఉన్న వారిని టార్గెట్ చేస్తారు. వారితో ప్రేమగా మాట్లాడి, స్నేహం చేసి మెల్లిగా తమ ఉచ్చులోకి లాగుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోషల్ మీడియా ఎక్కువ కావడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. తెలియని వ్యక్తులను కలిసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. మత్తులోకి ఎక్కించి ఆ తర్వాత చీట్ చేస్తున్నారని తెలిపారు.

## ఆధార్ అప్‌డేట్ ఉంటేనే.. ఫ్రీ జర్నీ!!

-మొదటిపేజీ తరువాయి

చేసుకోకపోవడంపై కొందరు కండక్టర్లు మహిళా ప్రయాణికులపై అసహనం? వ్యక్తం చేస్తుండడం గమనార్హం. అయితే ఆధార్ అప్‌డేట్ వ్యవహారం అనుకున్నంత ఈజీగా సాగడం లేదు. ఈ తరుణంలో ఫ్రీ టికెట్ జర్నీకి ఇబ్బందులు తప్పవా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే సమయంలో.. ఆధార్ అప్‌డేట్ ఉంటేనే టికెట్ అనే దానికి అధికారిక ఉత్తర్వులు ఏమైనా జారీ అయ్యాయా?.. పోనీ ఉద్యోగులకు ఏమైనా ఆదేశాలిచ్చారా? అనేదానిపై తెలంగాణ ఆర్టీసీ స్పందించాల్సి ఉంది.

**సిగ్నల్ లేదు.. పైసలియ్యండి!**

తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో క్యాష్‌లెస్ పేమెంట్‌లో భాగంగా.. ఆన్‌లైన్ పేమెంట్లను క్యూఆర్ కోడ్‌తో ప్రోత్సహిస్తోంది తెలంగాణ ఆర్టీసీ. అయితే కొందరు కండక్టర్లు ఈ విషయంలో తీవ్ర అసహనం ప్రదర్శిస్తున్నారు. ప్రయాణికులు అధికంగా ఉండడమో లేదంటే ఇతర కారణాలో తెలియదుగానీ.. సిగ్నల్ లేదని, టికెట్ మిషన్ పని చేయడం లేదని.. ఏదో ఒక కారణం చెబుతూ టికెట్‌కు క్యాష్ చెల్లించాలని కోరుతున్నారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ సిటీ బస్సుల్లో ప్రయాణికులు ఈ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

అధికారులను ప్రత్యేకంగా నియమించాలి. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలి. వరదలపై ఫిర్యాదు కోసం టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా ఉండాలి. విద్యా సంస్థలకు సెలవులపై తగు చర్యలు తీసుకోవాలి. ఐటీ ఉద్యోగులు ఇంటి నుంచి పనిచేసేలా అప్రమత్తం చేయాలి. వీలైనంత వరకు ప్రజలు రహదారులపైకి రాకుండా చూడాలి. ప్రాణ, ఆస్తి, పశుసంపద నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి"అని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

## తెలంగాణ ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై దృష్టి

-మొదటిపేజీ తరువాయి

పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు.
దేశవ్యాప్తంగా 12,800 శత్రు ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఎనిమీ ప్రాపర్టీస్ వేలం ద్వారా సర్కార్‌కు రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను బండి సంజయ్ అభినందించారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, శత్రు ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న శత్రు ఆస్తుల(ఎనిమీ ప్రాపర్టీస్) సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## బీసీ గర్జన సభను మరోసారి వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ఈ ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్టు 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కథన భేరి సభను వాయిదా వేసినట్లు తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ కథనభేరి సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. అసలు అయితే ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కథన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తొలుత నిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది.

## రాజగోపాలరెడ్డి పదవికి అడ్డుకుంటున్నెదవరు..

**నల్గొండ :** కాంగ్రెస్ అధిష్ఠానం నాకిచ్చిన మంత్రిపదవి హామీని అమలుచేయకుండా రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారు. వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు ధన్యవాదాలు' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని.. ప్రజలకిచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కార్ అమలు చేయాలని కోరారు.అవినీతిరహిత పాలన అందించాలం టూ సోమవారం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిన మాట నిజమేనని డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క ఓ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న అం శంపై రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నేతలు అడ్డుకుంటున్నారనే వాస్తవాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బయటపెట్టారని తెలిపారు.తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని తాను ఆశిస్తున్నట్టు రాజగోపాల్‌రెడ్డి స్పష్టం చేశారు. గత కొన్నిరోజులుగా రాజగోపాల్‌రెడ్డి మంత్రి పదవి అంశం తెలంగాణ రాజకీయాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన పలుమార్లు విమర్శలు కూడా చేశారు.

**పార్టీ వేటు తప్పదా**

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. సీఎం రేవంత్‌రెడ్డిని పదేపదే టార్గెట్ చేస్తూ విమర్శలు చేస్తున్న రాజగోపాల్ రెడ్డిని పార్టీలో నుంచి పంపేందుకు రంగం సిద్ధం అయినట్లుగా తెలుస్తోంది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశాలతో పాటుగా ప్రధానంగా రాజగోపాల్ వ్యవహారంపై సీఎం చర్చించినట్లుగా తెలుస్తోంది. రాజగోపాల్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకునే ప్లాన్‌లో అధిష్టానం ఉన్నట్లు సమాచారం.అటు సీఎం రేవంత్‌రెడ్డిపై కోమటిరెడ్డి బహిరంగంగా చేసిన విమర్శలపై పార్టీ హైకమాండ్‌కు కూడా నివేదికలు వెళ్లాయి. ఏఐసీసీ కూడా ఈ విషయంపై ఆరా తీసినట్లు తెలుస్తోంది.పార్టీ అంతర్గత వ్యవహారాలను బహిరంగంగా చర్చించడం సరికాదని క్రమశిక్షణ కమిటీ భావిస్తోంది. పార్టీకి నష్టం జరగకుండా ఈ అంశాన్ని సామరస్యంగా పరిష్కరించుకోవాలని అధిష్టానం చూస్తున్నట్లు సమాచారం. అయితే రాజగోపాల్ రెడ్డిపై క్రమశిక్షణ కమిటి వేటు వేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇక తనకు మంత్రి పదవి రాకపోవడంపై రాజగోపాల్ రెడ్డి అసంతృప్తిగా ఉన్నారని, అందుకే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేస్తున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హైదరాబాద్ వచ్చినప్పుడు రాజగోపాల్ రెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. ఈ భేటీ రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఇప్పటికే ఎంపీ మల్లు రవి కూడా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరేటప్పుడు తనకు మంత్రి పదవి ఇస్తామని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చిందని, అయితే ఆ హామీని రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకుంటున్నారని రాజగోపాల్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా హైకమాండ్ రాజగోపాల్ రెడ్డికి పదవిపై హామీ ఇచ్చిన మాట వాస్తవేమేనని కానీ అది కేబినెట్ కూర్పులో కుదరలేదన్నారు. దీనిపై రాజగోపాల్ రెడ్డి డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు తెలుపుతూ ట్వీట్ చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి పదేళ్లు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని చేసిన వ్యాఖ్యలను రాజగోపాల్ రెడ్డి బహిరంగంగా ఖండించారు. ముఖ్యమంత్రి ఎవరు అనేది పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని, ఇలాంటి వ్యాఖ్యలు పార్టీ విధానాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

# వర్షాల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భరోసా కల్పించాలి

మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు





**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు భరోసా కల్పించాలని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు మున్సిపాలిటీలో దెబ్బ తిన్న సామాన్యులను ఆదుకోవాలని మున్సిపల్ అధికారులను బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షపాతం నమోదు కావడంతో తగ్గట్టు డ్రైనేజ్ సదుపాయం లేకపోవడంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అయితే స్థానికంగా ప్రఖ్యాతిగాంచిన శివాలయం ప్రహరీగోడ పటిష్టమైన స్థాయిలో లేకపోవడం వల్ల కూలడం, పరిణామంగా 4 ఇండ్లు నేలమట్టం కావడం, ఆ కుటుంబీకులు కట్టు బట్టలతో బయట ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వారిని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని, ఇండ్లు కట్టుకోవడానికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ మేరకు ఆలయ నిర్వాహకులు చేపట్టిన చర్యలు ఏంటో సంబంధిత ఎండోమెంట్ అధికారులు తెలుసుకోవాలని, ప్రహరీగోడ కూలడంపై ఉన్నత స్థాయి అధికారులు చేపట్టిన చర్యలు ప్రజలకు తెలుపాలని, వాతావరణ శాఖ అధికారులు జారీచేసిన హెచ్చరికల ప్రకారం మళ్లీ వర్ష సూచనలు ఉన్నాయని, కావున లుకలుకగా మారిన మిగిలిన ఆలయ ప్రహరీగోడ వర్ష ప్రభావం వలన మళ్ళీ కులవచ్చని అందుకు సంబంధించి పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆలయ నిర్వాహకులకు వివరించారు. మున్సిపల్ అధికారులు ఏమైనా నోటీసులు జారీచేశారా లేక తమకు ఏమి పట్టనట్లు ఎప్పటి మాదిరి నిమ్మకునీరెత్తినట్లు ఉన్నారా అన్ని ప్రశ్నించారు. ఇకపై ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, బాబురావు, బండమీది మల్లేష్, సుమన్, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, భాను చందర్, షేక్ ఆరీఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీసులు





**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ అంశంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని బండి సంజయ్ ఆరోపించారు. అప్పటి మంత్రి కేటీఆర్ ప్రోద్భలంతో పోలీసులు తన ఫోన్, తన భార్య ఫోన్ ట్యాపింగ్ చేశారని.. కుటుంబ వ్యక్తిగత ఫోన్ సంభాషణలు విన్నారని బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేశారు. తన కుటుంబసభ్యులతో పాటు బంధువులు, ఇంట్లో పనిచేసే సిబ్బంది ఫోన్లు ట్యాపింగ్ చేసి వివరాలు తెలుసుకుని ఎన్నికల్లో లబ్ధి పొందాలని బీఆర్ఎస్ నేతలు చూశారని బండి సంజయ్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అధికారులు దర్యాప్తు చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ అంశంలో అడ్డగోలుగా ఆరోపణలు చేశారని పేర్కొంటూ బండి సంజయ్ సంజయ్‌కు కేటీఆర్ నోటీసులు ఇచ్చారు. ఎలాంటి ఆధారాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 48 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకుంటానన్న కేటీఆర్ తాజాగా బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు పంపించారు.ప్రస్తుత తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తన ఫోన్ తో పాటు కుటుంబసభ్యులైన హరీష్ రావు, కల్వకుంట్ల కవితల ఫోన్లు కూడా ట్యాప్ చశారని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్ ఆదేశాలతో ేాఎః మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఫోన్లు ట్యాపింగ్ చేపించారని బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని కేటీఆర్ ప్రజలకు నిరూపించుకోవాలంటే ఆలయానికి వచ్చి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. తాను గతంలోనే ఆలయానికి వెళ్లి తడి బట్టలతో ప్రమాణం చేశానని, ఎప్పుడు కావాలన్నా వచ్చి ప్రమాణం చేస్తాని బండి సంజయ్ అన్నారు. ఈ వ్యాఖ్యలు సీరియస్ గా తీసుకున్న కేటీఆర్.. అసత్యాలు ప్రచారం చేసినందుకు 48 గంటల్లో క్షమాపణ చెప్పాలని గడువిచ్చారు. కానీ నిర్ణీత సమయంలోగా బండి సంజయ్ చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోకపోవడం, తనకు క్షమాపణ చెప్పని కారణంగా కేంద్ర మంత్రికి లీగల్ నోటీసులు ఇచ్చారు.కరీంనగర్‌లో ఇటీవల మీడియాతో మాట్లాడిన బండి సంజయ్... నేను ఏం తప్పు చేశాను. మీ చెల్లెలు కవిత కూడా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని చెప్పారు. ఆమెకు మీరు లీగల్ నోటీసులిస్తారా?. కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశారని మాజీ పోలీస్ అధికారి రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో చెప్పడం నిజం కాదా. ఆయనకు కూడా కేటీఆర్ నోటీసులిస్తావా? అసలైన దోషులకు నోటీసులు ఇవ్వాలనుకుంటే తండ్రీకొడుకులు కేసీఆర్, ఆయన కొడుకు జీవితాంతం జైల్లోనే ఉంటారు. వాళ్లు మాట్లాడని బూతుల్లేవు. వాళ్లు చేయని తప్పులు లేవు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేయని అవినీతి లేదు. ఒక రాజకీయ నేతగా నిజాలు మాట్లాడిన తనకు నోటీసులిస్తే.. ఏం చేయాలో, వాటిని ఎదుర్కోవాలో తనకు తెలుసనని బండి సంజయ్ అన్నారు.

# సమీకరణాలు ముందు తెలియదా

**ఖమ్మంలో ముగ్గురు ఉన్నారు... నల్గొండలో ఉంటే తప్పేంటీ**

**కోమటిరెడ్డి హాట్ కామెంట్స్**



**నల్గొండ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం కాంగ్రెస్ పార్టీలో, రేవంత్ సర్కార్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. గత కొంత కాలంగా మంత్రి పదవి కోసం పట్టుపడుతున్న ఆయన.. సీఎం రేవంత్ సహా.. పార్టీపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తనకు ఎన్నికలకు ముందు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మాట తప్పుతున్నారని.. తన నియోజకవర్గానికి నిధులు కూడా విడుదల చేయటం లేదని బహిరంగంగానే ఘాటు వాఖ్యలు చేస్తున్నారు. తాజాగా.. మరోసారి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మునుగోడు నియోజవర్గంలోని ఎలగలగూడెంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి ఉంటే తనకు మంత్రి పదవి ఇవ్వకూడదనే రూల్ ఉందా? అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు మాట ఇచ్చే టైంలో ఈ విషయం తెలియదా అని నిలదీశారు.'మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే. నాకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా.. ఇప్పుడు కూడా చెప్తున్నా.. మీరు మాటిచ్చారు. ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటి వరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా నిధుల విడుదలను ఆపొద్దు. ఇస్తామన్నమాట ఆలస్యమైంది.. సమీకరణాలు కుదరడం లేదు అంటున్నారు. సమీకరణాలు ఎందుకు కుదరటం లేదు?. ఎవరు అడ్డుకుంటున్నారు రాకుండా..? నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని' అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.'పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండోసారి ప్రామిస్ చేసినప్పుడు మేమిద్దరం అన్నదమ్ములం ఉన్నామని తెలియదా? ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య.. ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉంది. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా?' అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.'అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి? ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్నా. ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు.. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి. భువనగిరి నుంచి ఎంపీగా పని చేశాను.. నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను.. నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా.. మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు' అని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# మగ బిడ్డకు నాలుగున్నర లక్షలు,ఆడ బిడ్డకు 3 లక్షల ధర

**సృష్టి కేసు సిట్ కు బదిలీ**

**సికింద్రాబాద్ :** సికింద్రాబాద్ సృష్టి కేసును సిట్ కు బదిలీ చేశాం. జులై లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించాం. మొదటగా 8 మందిని తర్వాత 16 మందిని అరెస్ట్ చేశామని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. రెండో కేసులో చనిపోయిన బేబీ నీ చూపించి డబ్బులు వసూలు చేశారు. 10 నుండి 20 లక్షల వరకు డబ్బులు బాధితుల నుండి తీసుకున్నారు. నలుగురు వైద్యులు,మిగిలిన ఏజెంట్లను అరెస్టు చేశామం. విశాఖ లో బేబీ డెలివరీకి ఇచ్చారు. నమ్రత బ్యాంక్ ఖాతాలను నిలుపుదల చేశామని అన్నారు. గైనకాలజీ డాక్టర్ సూరి శ్రీమతి పేరు పై ఉన్న లైసెన్స్ నెంబర్ తో,లెటర్ హెడ్స్ తో అక్రమాలు చేశారు.ఆమె ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశాం. 25 మంది అరెస్ట్ అయిన వారిలో వైద్యులు,ఏజెంట్లు ఉన్నారు. సికింద్రాబాద్ సృష్టి సెంటర్ ను పేషంట్స్ వచ్చే వారికి కన్సల్టెన్సీ కేంద్రంగా ఉపయోగించారు. ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తున్నారు. సృష్టికి అనుమతులు రద్దయి చాలా రోజులైందని అన్నారు. ధన శ్రీ సంతోషి ప్రధాన ఏజెంట్ కాగా సబ్ ఏజెంట్లు నియమించుకుని నెట్ వర్క్ ను విస్తరించింది. ఈ కేసులో సరోగెట్ గా, అండ దానం ఇచ్చే వారిగా కొందరు మహిళా ఏజెంట్లు నటించారు. ల్యాబ్ టెక్నీషియన్ల,ఫార్మా వర్కర్లు ఈ కేసులో భాగస్వాములుగా ఉన్నారు. 9 నెలలు పూర్తవుతున్న గర్భవతులను గుర్తించి సరోగసి కోసం వచ్చిన తల్లి తండ్రులకు అప్పగించారు. మగ బిడ్డకు నాలుగున్నర లక్షలు,ఆడ బిడ్డకు 3 లక్షలకు ధర నిర్ధారించారు. ఇలాంటి సెంటర్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి,అనుమతులు ఉన్న వాటికే ప్రజలు సంప్రదించాలని అన్నారు.


## బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేక దృష్టి

కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. కమీషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" కార్యక్రమంలో భాగంగా కార్పోరేషన్ పరిధిలో 17 వ డివిజన్ లోని సూర్యోదయ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానీకారక చెత్తపై కాలనీ ప్రజలకు కమీషనర్ బి.శరత్ చంద్ర అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజల సహకరంతో పారిశుద్ధ్య నిర్వాహణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ వీ.రాజ్ కుమార్, ఐసీ ఎస్ఐ జీ.వెంకట్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ ఆహ్వానం అందుకున్న రాహుల్ గాంధీ



**ప్రభాత సూర్య , న్యూఢిల్లీ:** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలసి, వివాహ వేడుకకు ఆహ్వానించిన టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి – దివ్య రెడ్డి వివాహ మహోత్సవం ఈనెల 17న శంషాబాద్‌లోని జిఎంఆర్ అరేనాలో అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా జక్కిడి ప్రభాకర్ రెడ్డి, మంగళవారం న్యూఢిల్లీలో రాహుల్ గాంధీని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపిన రాహుల్ గాంధీ, వివాహ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించేందుకు ఆసక్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. జక్కిడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీతో ఉన్న సుదీర్ఘ అనుబంధం, రాష్ట్ర యువజన కాంగ్రెస్ బలోపేతానికి శివ చరణ్ రెడ్డి అందిస్తున్న కృషి, పార్టీ కార్యక్రమాలలో ఆయన చురుకుదనం భేటీ సందర్భంగా ప్రస్తావనకు వచ్చాయి.

## గట్టుప్పల్ బీరప్ప కామరాతి బోనాల పండుగకు ఎమ్మెల్యే ఆహ్వానం



**గట్టుప్పల్, ఆగస్టు 12 (ప్రభాతసూర్య):** ఘట్టుప్పల్ గ్రామంలో ఈ నెల 18న జరగనున్న శ్రీ బీరప్ప కామరాతి బోనాల పండుగకు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఘట్టుప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య, కురుమ సంఘం నాయకులు కుండే చిన్న సత్తయ్య, బాలయ్య, శ్రీశైలం, చంద్రయ్య, బండారు శ్రీశైలం, మందుల శంకర్, బండ వేణు, కుండే రాజు, శ్రీశైలం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘట్టుప్పల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**గట్టుప్పల్, ఆగస్టు 12: ప్రభాతసూర్య** గట్టుప్పల్ మండల ప్రజలకు శుభవార్త. రానున్న ఆగస్టు 17వ తేదీ ఆదివారం కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘట్టుప్పల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించ బోతున్నారు ఈ శిబిరం ఘట్టుప్పల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతుంది. 50 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కంటి శుక్లాల (ముత్యంరోగం) శస్త్రచికిత్స అవసరమైన వారిని అదే రోజు హైదరాబాద్‌కు తరలించి ఉచితంగా ఆపరేషన్ చేసి తిరిగి తీసుకవస్తారు. మండల ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకొని తమ కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వాహకులు సూచించారు.

## గట్టుప్పల్ గ్రామంలో బీరప్ప కామరాతి బోనాల పండుగకు ఎస్ఐకి ఆహ్వానం



**గట్టుప్పల్: 12 ప్రభాతసూర్య** ఈ నెల 18న గ్రామంలో జరగనున్న శ్రీ బీరప్ప కామరాతి బోనాల పండుగకు గట్టుప్పల్ ఎస్ఐ ఎం సంజీవరెడ్డిని గట్టుప్పల్ కురుమ సంఘం సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య, నాయకులు కుండే చిన్న సత్తయ్య, బాలయ్య, శ్రీశైలం, చంద్రయ్య, బండారు శ్రీశైలం, మందుల శంకర్, బండ వేణు, కుండే రాజు, శ్రీశైలం, మహేష్ పాల్గొన్నారు

# మనం శాశ్వతం కాదు మనం చేసే మంచి పనులు శాశ్వతం

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ఎలగలగూడెం గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించిన ఎంఎల్ఏ, ఎమ్మెల్సీ

నాకు అన్యాయం జరిగిన ఒకటే నా ప్రజలకు జరగొద్దు

రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి ఇచ్చినపుడు మా ఇద్దరి అన్నదమ్ముల్లకు మంత్రి పదవి ఇస్తేంటి

రోడ్డు వేస్తేనే అభివృద్ధి జరుగుతుంది ... ఎమ్మెల్సీ సత్యం

నూతన భవనం ప్రారంభించడం అభినందనీయం

**మునుగోడు (ప్రభాత సూర్య) :** నాకు అన్యాయం జరిగిన పర్వాలేదు కానీ నా మునుగోడు ప్రజలకు అన్యాయం జరగొద్దు అని ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు..మునుగోడు మండలంలోని ఏలగలగూడెం గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు..ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు..గ్రామ పంచాయతీ భవన నిర్మాణముకు భూమి ఇచ్చిన దంపతులను సన్మానించారు..గ్రామ సమస్యలను ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ల దృష్టికి తీసుకెళ్లారు. .ముఖ్యంగా రోడ్డు సమస్యను పరిష్కరించాలని కోరారు. .ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు..ఎమ్మెల్సీ నెల్లికంటీ సత్యం మాట్లాడుతూ అనాడు సరియైన నిధులు లేక రోడ్ల సమస్యలు ఉండడం జరిగిందని, రోడ్ల సమస్యతో అనేక ఇబ్బందులు పడడం జరిగింది. రోడ్డు వేస్తేనే అభివృద్ధి అనేది అవుతుంది అన్నారు.. నిత్యం నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి చేయడం అభినందనీయం అన్నారు.. ఎమ్మెల్యేతో కలిసి ప్రయాణం చేస్తామన్నారు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...ఈ గ్రామానికి ఎమ్మెల్సీ రావడం గొప్ప విషయం అన్నారు. కలిసిమెలిసి పనిచేసి అభివృద్ధి చేయాలని ముందుకు సాగుతున్నామన్నారు. పార్టీలు వేరైనా ఎక్కడ న్యాయం ఉంటే అక్కడే ఉంటానన్నారు. సత్యం గారు నేను కొట్లాడుతా ఎర్ర సైన్యం కూడా నా వెంటా రావాలి.నిజాయితీగా కష్టపడి పని చేసే వాళ్ళమ్మటి ఉండాలి.రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి ఇచ్చినపుడు మా ఇద్దరి అన్నదమ్ముల్లకు మంత్రి పదవి ఇస్తే తప్పా అన్నారు...ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చిన మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదన్నారు.కష్టాల్లో ఉన్న ప్రతి పేదవాడికి అండగా ఉంటామనీ హామీ ఇచ్చారు. నాకు పదవి ముఖ్యం కాదు నా ప్రజలు ముఖ్యమన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,మేకల ప్రమోద్ రెడ్డి, ఏఈ సతీష్ రెడ్డి, ,మాజీ సర్పంచ్ సురిగి చలపతి, ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు మిరియాల వెంకటేశ్వర్లు, జక్కలి శ్రీను, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ,గురిజ రామచంద్రం, అనంత లింగస్వామి గౌడ్, బీమనపల్లి సైదులు, పాల్వాయి చెన్నారెడ్డి, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, తీర్పాటి వెంకటేశ్వర్లు ఈదులకంటి కైలాస్, ఎండి అన్వర్, గోసుకొండ మల్లేష్, అద్దంకి వెంకటయ్య, అనంత సాయి గౌడ్ ,విద్యుత్ శాఖ అధికారులు, కార్యదర్శి, గ్రామస్థులు పాల్గొన్నారు.





# సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తాం

-పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి




**చౌటుప్పల్.ఆగస్టు 12. ప్రభాత సూర్య :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు చౌటుప్పల సిపిఎం పార్టీ మండల, మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి జయంతిని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సీతారాం ఏచూరి ఆశయాలను సాధిస్తామని నినాదించారు. అనంతరం బీహార్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమంను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు బీహార్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరు మీద నెల రోజుల్లో నిరుపేదలను, అసంఘటిత కార్మికుల ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పేరుతో 62 లక్షల ఓట్లను తీసివేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి ఏజెంట్ గా మారి బిజెపికి ఓట్లు పడని ప్రాంతాలలో ఏదో ఒక పేరుతోటి ఓట్లను తొలగిస్తున్నారని అన్నారు. ఈ పరిణామం ప్రజాస్వామ్యం వ్యతిరేకమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు,రాగిరి కృష్ణయ్య,గోశిక కరుణాకర్,నాయకులు బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, తూర్పునూరి మల్లేశం,కొండే శ్రీశైలం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15న న్యూఢిల్లీకి బయలుదేరుతున్న ఎన్ డిఆర్ఎం టిఆర్ఆర్ఎస్ ప్రతినిధుల బృందం



**హైదరాబాద్, ఆగష్టు 12( ప్రభాత సూర్య):** నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ కమిటీ, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర, జిల్లా కమిటీలు ఈనెల 15న న్యూఢిల్లీకి రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర హెూం శాఖామంత్రి ని, సోషల్ జస్టిస్ మినిస్టర్ ని , కేంద్ర మంత్రులతో పాటు జి.కిషన్ రెడ్డి ని,జాతీయ ఎస్సీ కమీషన్ ను కలువబోతున్నాం . తెలంగాణ ప్రాంత రజక కులస్తుల జీవనవిధానంపై సమగ్ర సమాచారంతో తెలంగాణ రాష్ట్రం నుంచి 20 మంది ప్రతినిధుల బృందం బయలుదేరుతున్నారని జాతీయ అధ్యక్షులు నడిమింటి శ్రీనివాస్ , రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏదునూరి వీరన్న మరియు ఏదునూరి సోము నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తా

గుడిమల్కాపురం మాజీ ఎంపిటిసి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు -శివరాత్రి కవితా విద్యాసాగర్

విద్యా వాలంటరీ నియమించి ఏడాది పాటు వేతనం అందజేస్తానని హామీ

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేస్తా



**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 12( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని పుట్టపాక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉపాధ్యాయులను కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ కోరారు. పుట్టపాక ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి విద్యార్థులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 210 మంది విద్యార్థులకు కేవలం ఐదుగురు ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలకు ఒక విద్యా వాలంటరీను నియమించి ఏడాది పాటు వేతనం అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించే క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు కూడా అందజేస్తానన్నారు. భవిష్యత్తులో కూడా పుట్టపాక ప్రాథమిక పాఠశాలకు ఎలాంటి సహాయం కావాలన్నా చేస్తానని విద్యార్థుల కష్టపడి చదువుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరయ్య, గ్రామ పెద్దలు దొంతగాని పెద్దులు, దొంతగాని అమరేందర్, పిట్ట రాములు ,గాజుల మహేష్,జోకు మహేష్, బోయిని మల్లేష్, ఈదుల విక్రమ్ ,పంకేర్ల వికాస్ ముంత సాయి ముంత శ్రీశైలం, గాజుల సిద్దు, రాచకొండ గిరిబాబు, ఉపాధ్యాయులు అంతటి శ్రీను, విమల తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా గడువును పొడిగించాలి

-సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్



**చౌటుప్పల్.ఆగస్టు 12. ప్రభాత సూర్య:** రైతు బీమా దరఖాస్తు గడువు నేటితో ముగుస్తుందన రైతులు కొంతమంది వ్యవసాయ పని ఒత్తిడి వల్ల, కొన్ని ఇతర కారణాల వల్ల అందుబాటులో లేక రైతు బీమాను దరఖాస్తు చేసుకోలేకపోయారని కావున ప్రభుత్వం రైతు బీమా దరఖాస్తు గడువు పొడిగించాలని సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.


# నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు

: సీపీ అవినాష్ మహంతి...




**చందానగర్ ప్రభాత సూర్య : :** చందానగర్ ఖజానా జ్యువెలరీ బంగారం షాప్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు.చోరీ ఘటనపై మాట్లాడిన సీపీ.. 10.35 గంటలకు బైక్ లపై వచ్చిన ఆరుగురు నిందితులు మాస్క్ లు ధరించి షాప్ లోకి చొరబడ్డారని, అందులో ముగ్గరి వద్ద గన్ లు ఉన్నట్లు తెలిపారు. 10.35 నిమిషాల నుండి 10.45 నిమిషాల వరకు నిందితులు షాప్ లోనే ఉన్నారని, షాప్ లోకి చొరబడిన నిందితులు ముందుగా సీసీ టీవీ కెమెరాపై కాల్పులు జరిపారని, అనంతరం లాకర్ తాళాలు ఇవ్వాలంటూ అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కుమార్ పై కాల్పులు జరిపారని, అతని కాలుకు గాయాలు అయినట్లు తెలిపారు. ఘటన స్థలంలో రెండు ఖాళీ క్యాట్రిడ్జ్ లు దొరికాయని అన్నారు. నిందితులు షాప్ లో కేవలం 10 నిమిషాలు మాత్రమే ఉన్నారని, స్పాట్ లో దొరికిన వెండి వస్తువులను దోచుకెళ్లారని, ఎంత మొత్తంలో చోరీ జరిగింది అనేది ఇంకా స్పష్టత లేదన్నారు సీపీ అవినాష్ మహంతి. నిందితులనుపట్టుకునేందుకు 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల జిల్లాల పోలీసులను, టోల్ గేట్ల వద్ద కూడా ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామన్నారు. నిందితులు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అనేదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుని కలిసిన తోకల సాయి కుమార్



**చౌటుప్పల్.ఆగస్టు12. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు ను హౌస్ అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ మంగళవారం వారి నివాసంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి తోకల సాయికుమార్ వారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలోని పలు సమస్యలను వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బుడ్డ సురేష్ కుమార్, మాజీ పట్టణ అధ్యక్షులు ఉడుగు వెంకటేశం, ఉపాధ్యక్షులు నల్ల శివప్రసాద్ , గుండెబోయిన వెను యాదవ్, బూత్ అధ్యక్షులు కనుగు శేఖర్ సత్తి రెడ్డి, దామోదర్ రెడ్డి, బొల్లమోని నరసింహ, మార్గం స్వామి లు పాల్గొన్నారు.

# గ్రామంలో నీటి సమస్య తలెత్తడంతో గ్రామపంచాయతీ వద్ద నిరసన కార్యక్రమం,

గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 12( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల లోని గుజ్జ గ్రామంలో గత 20 రోజులుగా తాగునీరు వాడుకనీరు రాకపోవడం, వీధి దీపాల సమస్య అనేక సమస్యలు ఉండడంతో గుజ్జ గ్రామ,బిఆర్ఎస్, బిజెపి, టిడిపి పార్టీల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, గ్రామ ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పించడంలో ప్రభుత్వం విఫలం కావడంతో గుజ్జ గ్రామ పార్టీల నాయకులు గ్రామపంచాయతీ వద్ద ధర్నా చేపట్టారు, దశాబ్దాలుగా గుజ్జ గ్రామానికి, గుజ్జ నుండి చల్మడ ,గుజ్జ నుండి ఏపూరి ,గుజ్జ నుండి లింగ వారి గూడెం ,గుజ్జ నుండి కోతులారం లింక్ రోడ్లు కూడా నిర్మాణం లేదు, ఎమ్మెల్యే స్పందించి గ్రామాన్ని ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని నిరసన వ్యక్తం చేశారు, స్పందించిన సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీవో నరసింహారావు, కార్యదర్శి లింగస్వామి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదేవి సత్తయ్య, బిజెపి మండల నాయకుడు కుకుడాల మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మైలా యాదవ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ రాచకొండ రాజు, బిజెపి మండల ఉపాధ్యక్షుడు ఎలిజాల శ్రీను,బిఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి ఏర్పుల సైదులు, మాజీ వార్డ్ మెంబర్ చాడ రాములు, దేవాలయ మాజీ చైర్మన్ ఎనుగుల చిరంజీవి, చాడ అంజయ్య, మల్లె నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ కార్యదర్శి గుమ్మల్ల ప్రవీణ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పగిళ్ల శ్రీకాంత్, శ్రీపతి నరసింహారెడ్డి, బొల్లెఎం ఎల్లయ్య, చాడ నరసింహ, బంగారు వెంకటేష్, చాడ శ్రీశైలం, ఏర్పుల గాలయ్య, ఉప్పలపల్లి యాదయ్య, కుకుడాల ఆదిరెడ్డి, ఎన్న నర్సిరెడ్డి,మంగ నరసింహ, కోర్ల సత్తిరెడ్డి, దోటి సుధాకర్, పోలోజు వెంకటేష్, ఏనుగుల బాబు, వసుకుల ముత్యాలు, వెలిజల శ్రీను, మేకల అంజయ్య, బోయ మల్లయ్య, ఎర్ర నాగేష్, బొల్లెఎం ముత్తయ్య, గంట గోపాలు, గోపరాజు లింగస్వామి, పర్సనబోయిన శంకర్ , శ్రీపతి సమరసింహారెడ్డి, ఎర్రగాలయ్య, నీలా అంజయ్య, ఏనుగుల రాములు, షేక్ సయ్యద్ అలీ, దోడ అంజిరెడ్డి, గంగాదేవి కిష్టయ్య, బాలరాజు, గడ్డం సాలయ్య ,ఎనుగుల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

:ఎంఈఓ ఆంజనేయులు



**మద్దూర్ ఆగస్టు 12 ప్రభాతవార్త:** ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిడ్జింత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు విద్యార్థుల సమక్షంలో క్రీడా సామాగ్రిని ప్రదర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం క్రీడానిధిలో భాగంగా మంజూరు చేసిన 25వేల రూపాయల క్రీడా సామాగ్రిని కొనుగోలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రతి విద్యార్థి జీవితంలో చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో క్రీడా నిధి ద్వారా 25వేల రూపాయలను కేటాయించడము అభినందనీయమన్నారు.ఈ అవకాశాలను క్రీడాకారులు ఉపయోగించుకొని క్రీడలలో రాణించాలన్నారు.క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందించబడుతుందని పేర్కొన్నారు. కేటాయించినటువంటి పీరియడ్లో క్రీడా సామాగ్రిని ఉపయోగించుకుని సాధన చేయాలన్నారు.సాధన అనంతరం వాటిని జాగ్రత్తగా చూసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, వేణుగోపాల్, వెంకట్ రాములు, భీమ్సేన్, కె. శ్రీనివాస్, ఆనందం, రంగ శ్రీనివాస్, రామకృష్ణ, హనుమంతు, సుజాత, వరలక్ష్మి, పీ డీ కతలప్ప, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీలో వర్షాల కారణంగా దెబ్బ తిన్న రోడ్లను బాగు చేయాలి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతినడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని స్థానికులు రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ ను కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనిని అనుసరించి మంగళవారం అధికారులు ద్వారకానగర్, బ్యాంక్ కాలనీ, యాదవ మిత్ర కాలనీ, షిర్డీ సాయిబాబా కాలనీ, వికాస్ నగర్ కాలనీ, ప్రశాంత్ నగర్ కాలనీ, సూర్యోదయ కాలనీ, బాలాజీ నగర్ కాలనీ, బృందావన కాలనీ రోడ్లను పరిశీలించి, త్వరితగతిన మరమ్మతులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, కమిషనర్ బి.శరత్ చంద్ర, డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమం కోసం జడ్పిటిసి సురేందర్ రెడ్డి లాగా ముందుండాలి

5 లక్షలు విరాళంగా ఇచ్చిన మర్రిగూడ మండలం జడ్పిటిసి

విద్య అభివృద్ధి రివ్యూ సమావేశంలో

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని, ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు... నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన విద్యాభివృద్ధి కొరకై అధికారులతో రివ్యూ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...బడిఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని, ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు..విద్యార్థుల ఇళ్లకు వెళ్లి పాఠశాల, విద్య ఆవశ్యకతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.. వసతి గృహాలలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వారి సంక్షేమం కోసం ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునివ్వడంతో మర్రిగూడ మండలం జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి వెంటనే విద్యార్థుల వసతి గృహాల అభివృద్ధి కొరకై 5 లక్షల రూపాయలు విరాళం ఇవ్వడం జరిగిందని తెలిపారు.. ఈ విధంగా ప్రతి ఒక్కరూ విద్యార్థుల అభివృద్ధికై భాగస్వాములు కావాలని కోరారు..

# దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి గద్దె దిగాలి

ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న రాహుల్ కు ప్రజా సంఘాల మద్దతు

రాజ్యాంగ శక్తుల ఐక్యతతోనే ప్రజాస్వామ్య రక్షణ

హనుమకొండ అమరవీరుల స్థూపం వద్ద విద్యార్థి, ప్రజా సంఘాల ధర్నా




**హనుమకొండ, ఆగస్టు 12( ప్రభాత సూర్య):** ప్రజాస్వామ్యంలో ఎన్నికలు లేకమని, ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించే ఓట్లను తారుమారు చేసి దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బిజెపి ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం అమరవీరుల స్థూపం వద్ద టిఎస్ఎఫ్, పిఎస్ఎఫ్, విసికె ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ధర్నాలో విసికె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకర శ్రీనివాస్, కన్నం సునీల్, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కూనూరు రంజిత్ గౌడ్ తదితర సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరగాల్సిన సార్వత్రిక ఎన్నికలను ఇవిఎం ల ద్వారా నాశనం చేయడంతో పాటు దొంగ ఓట్లను నమోదు చేసి అక్రమ పద్ధతిలో గెలిచి రాజ్యమేలుతున్న బిజెపి ప్రభుత్వం వెంటనే గద్దె దిగి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్ల కుంభకోణాన్ని కళ్ళకు కట్టినట్లు బట్టబయలు చేసిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి దేశంలోని ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతున్న శక్తులన్నీ ఐక్యం కావాలని, ఇవిఎం లు రద్దయ్యేవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. గత 20 సంవత్సరాల నుండి బ్యాంసెఫ్ లాంటి సంస్థలు ఇవిఎం ల రద్దు కోసం పోరాటం చేస్తున్న దొడ్డి దారిన అధికారంలోకి రావడానికి అలవాటుపడిన పాలకవర్గాలు ఇవిఎం లను స్థానంలోనున్న కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి నేడు ఐవిఎం లను రద్దు చేసి బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని పోరాడడం మంచి పరిణామమని అన్నారు. ఇవిఎం రద్దుతో పాటు దొంగ ఓట్లను తొలగించడం కోసం జరిగే పోరాటంలో రాజ్యాంగ శక్తులు రాహుల్ కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. దొంగ ఓట్ల కుట్ర, రాజ్యాంగ రక్షణ, ఇవిఎం ల రద్దుకై గ్రామ గ్రామాన జరిగే చైతన్య పోరాటంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ముందు వరుసలో ఉందని తెలిపారు. దొంగ ఓట్ల కుట్రలో భాగమైన అధికారులను అరెస్టు చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆశీర్వాదం, గునిగంటి శ్రీనివాస్, దయాల సుధాకర్, ఇజ్జగిరి సురేష్, జన్ను పద్మ, ఆరేపల్లి త్రివేణి, అడ్లూరి పద్మ, శామంతుల శ్రీనివాస్, ఎగ్గడి సుందర్ రామ్ వివిధ సంఘాల నాయకులు కన్నాల రవి, రామంచ శ్రీను, నాగారం మనీతేజ, వంశీ కృష్ణ, తోట రమేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## 'ఖజానా'పై దుండగుల కాల్పులు

డిప్యూటీ మేనేజర్ సతీష్కు గాయాలు

వెండి ఆభరణాలతో దుండగులు పరార్...




చందానగర్ ప్రభాత సూర్య : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖజానా జ్యువెల్లర్ షాపు లో గుర్తు తెలియని ఆరుగురు దుండగులు ఆయు ధాలతో వచ్చి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. చందా నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలి పిన ప్రకారం చందానగర్ లోని ఖజానా జ్యువెల్లర్స్ షోరూంలో మంగళవారం ఉదయం 10.30 గం టల సమయంలో నలుగురు వ్యక్తులు ఆయు ధాలతో వచ్చి కాల్పులు జరిపారు. సిసి ఫుటేజ్ లను సైతం ధ్వంసం చేశారు. అందులో ఉన్న సిబ్బంది ఆపడానికి ప్రయత్నించే క్రమంలో డిప్యూటీ మేనేజర్ సతీష్ కాలుకు బుల్లెట్ తగిలి గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న ఒక బ్యాగ్ లో వెండి ఆభరణాల మూట తీసుకొని పరారయ్యారనీ తెలిపారు. దీనితో అతన్ని చికిత్స నిమిత్తం పక్కనే ఉన్నా పిఆర్ కే హాస్పిటలు తరలించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు షోరూం యజమానుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆ వ్యక్తులు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అన్న వివరాలు తెలియాల్సి ఉందని, ఎలాంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం సంభవించలేదని పోలీసులు తెలిపారు.


## సైన్స్, స్పిరిచ్యువాలిటీ (ఆధ్యాత్మికత), అండ్ లీడర్‌షిప్ కార్యక్రమం



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోని యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తంగా ఇస్కాన్ వారి హరేకృష్ణ మూవ్‌మెంట్ తో కలిసి 'సైన్స్, స్పిరిచ్యువాలిటీ (ఆధ్యాత్మికత), అండ్ లీడర్‌షిప్' అనే అంశంపై ఒక ఆహ్వాన ప్రసంగాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి అక్షయపాత్ర ఫౌండేషన్ అధ్యక్షులు సత్య గౌర చంద్రహాస ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకత్వ లక్షణాలు, సైన్స్, టెక్నాలజీతో ఆధ్యాత్మికతను అనుసంధానించినప్పుడు మాత్రమే సాధ్యమవుతాయని తెలిపారు. నిరంతర అభ్యసన ప్రక్రియ ద్వారా ఎప్పటికప్పుడు నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ప్రాముఖ్యతను ఆయన వివరించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. సర్వతోముఖాభివృద్ధికి మనం ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని పునరుద్ఘాటించారు. ప్రస్తుత రోజుల్లో ఆధ్యాత్మికత ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. మన పూర్వీకులు, ఋషులు అందించిన జ్ఞానాన్ని మనం మర్చిపోకూడదని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే కృష్ణాష్టమి సందర్భంగా ఇస్కాన్ సభ్యులు, ఎంజీఐటీలోని కల్చరల్ క్లబ్‌ల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

## టీకాతో నివారించగల వ్యాధులతో పాఠశాల వయస్సులో అందించే బూస్టర్ డోస్ కీలకం..

డాక్టర్ పి మదన్ మోహన్, ఎం డి పీడియాట్రిక్స్, హోప్ చిల్డ్రన్స్ హాస్పిటల్, హైదరాబాద్..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్‌ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడుతుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ ఐ పి) 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. హైదరాబాద్ లోని హోప్ చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఎం డి పీడియాట్రిక్స్ డాక్టర్ పి మదన్ మోహన్ మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యాన్ని ప్రణాళిక చేయడం అనేది మొదటి కొన్ని సంవత్సరాలకు మించి ఉంటుంది. 4 నుండి 6 సంవత్సరాల వయసులో బూస్టర్ అనేది పాఠశాల విద్య ప్రారంభ దశలో చేయటం ద్వారా శాశ్వత రక్షణను అందించే ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. పోషకాహారం, చెక్‌లిస్ట్‌లో తల్లిదండ్రులు చేర్చవలసిన కీలక అంశం ఇది" అని అన్నారు. డాక్టర్ పి మదన్ మోహన్ రావు మాట్లాడుతూ , "పాఠశాల ప్రవేశ వయస్సులో బూస్టర్ మోతాదులు అందించబడినప్పుడు, మనం మరింత బలమైన, మరింత స్థిరమైన ప్రజారోగ్య వ్యవస్థను సృష్టించగలం. ఇది వ్యాధుల వ్యాప్తిని , చికిత్స భారాన్ని తగ్గిస్తుంది. భారతదేశం చాలా కష్టపడి నిర్మించిన నివారణ సంస్కృతిని బలోపేతం చేస్తుంది అని అన్నారు. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్ల వాడకాన్ని సిఫార్సు చేస్తుంది, ఇవి ఒకే మోతాదుతో బహుళ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణను అందిస్తాయి. ఇవి ముఖ్యంగా పాఠశాల సంవత్సరాల్లో ప్రయోజనకరంగా ఉంటాయి. ఎక్కువ మంది టీకాల ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకసారి మాత్రమే జరిగే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి అని తెలిపారు.

## పీజేటీఎస్ఏయూలో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవం




**గండిపేట్, : సూర్య ప్రతినిధి** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంగళవారం జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, నాలెడ్జ్ మేనేజ్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. పద్మశ్రీ ఎస్సార్ రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ వివేకవర్ధన్ జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. నాలెడ్జ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందుతున్న వివిధ సేవలను ఆయన వివరించారు. యూనివర్సిటీ లైబ్రరీ సేవలు గురించి విద్యార్థులు ఈ సందర్భంగా పంచుకున్నారు. డిజిటల్ మాధ్యమాలు ఎన్ని అందుబాటులోకి వచ్చిన గ్రంథాలయాల ప్రాధాన్యత ఏ మాత్రం తగ్గలేదని యూనివర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ అన్నారు. గ్రంథాలయ సేవలను విద్యార్థులంతా విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ బలరాం, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ శశికళతో పాటు, విద్యార్థులు లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి

రాజేంద్రనగర్ మండల్ సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** సీతారాం ఏచూరి ఆశయ సాధనకు కృషి చేయాలని రాజేంద్రనగర్ మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జాజాల రుద్రకుమార్ అన్నారు. సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా జిఎం కురుమన్న సీతారాం ఏచూరికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. .ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ యోధుడు, భారత కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో (మార్క్సిస్ట్) పార్లమెంటరీ వర్గపు నాయకుడని తెలిపారు. విశాఖపట్నంలో జరిగిన సీపీఎం మహాసభల్లో అతను పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాడని, భిన్నమైన సైద్ధాంతిక తంతువులను ఒకచోట చేర్చడంలో ఆనందించే వ్యూహకర్త అని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలు తిప్పుకొడుతూ కార్మికులు ప్రజలు విద్యార్థులు యువకులు పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంఖ్యలు అని నినాదంతో తమ సమస్యలు పరిష్కారం కోసం ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జిఎం కురుమయ్య, పి భాస్కర్, బి వెంకటయ్య, పార్టీ సభ్యులు ఎం తిరుమలేష్, ఎస్ శ్రీశైలం, అంజయ్య, గోపాల్, బాపురెడ్డి, రాములు, ప్రవీణ్, సచిన్, శశికాంత్, కార్తీక్, ఈ సదస్సులో 50 మంది పై చిలుకు కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగూడ పాఠశాలలో ఘనంగా ఎ ఐ ఎస్ ఎఫ్ 90 వ ఆవిర్భావ దినోత్సవం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** అఖిల భారత విద్యార్థి సమైక్య ఎ. ఐ. ఎస్ ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని శేర్లింగంపల్లి మండల ఆధ్వర్యంలో కొత్తగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం జరిగింది. ఈ ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ శేర్లింగంపల్లి మండల కార్యదర్శి ధర్మ తేజ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ..భారతదేశ కోసం పొత్తిలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు అని దేశం కోసం పోరాడినటువంటి విద్యార్థి సంఘం ఏదైనా ఉందంటే అది కేవలం మొట్టమొదటి విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ అని గర్వంగా మనం చెప్పుకోవచ్చు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ఆజాద్ ల ఇంక ఎందరో అమర వీరుల ఆశయ సాధన కోసం బద్రుద్దిన్ ద్దీన్, ప్రేమ్ నారాయణ భార్గవ్, నాయకత్వాన ఆవిర్భవించడం జరిగింది. పోరాటాలు త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్రనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం అమలుపై నిరంతరం పోరాటం సాగిస్తూ గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటాలు కొనసాగుతున్నాయి. నాటి నుండి నేటి వరకు అనేక మైనటువంటి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రభుత్వ విద్య, విద్యాలయాల అభివృద్ధి , పేద బడుగు బలహీన వర్గాల ప్రజల విద్యార్థుల మేలు కోసం మాట్లాడుతుందని అన్నారు, ప్రస్తుతం సమాజంలో కార్పొరేట్ విద్యా విధానం హవా కొనసాగుతుంది వాటిని అదుపు పెట్టడంలో ప్రభుత్వ అధికారులు చూసి చూడనట్టుగా ఉంటూ ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రభుత్వ విద్యకు ద్రోహం చేస్తూ డబ్బుంటే హై హై డబ్బు లేదంటే నహి నహి ఉన్నట్టుగా పేద విద్యార్థి జీవితాలు కొనసాగుతున్నాయి. ఈ దోపిడీ విద్యా విధానం కి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ పోరాడుతుందని శేర్లింగంపల్లి మండల కార్యదర్శి తేజ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## బైక్ పైనుంచి జారిపడి... చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

**చౌటుప్పల్.ఆగస్టు13. ప్రభాత సూర్య:** ద్విచక్ర వాహనం పై నుండి జారిపడి గాయాలతో చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన చౌటుప్పల్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సిఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ మండల కేంద్రం పంతంగి గ్రామానికి చెందిన బోయ బిక్షం(40) అతని తల్లి బోయ సాయమ్మ(70) తల్లి కొడుకులు ఇరువురు కలిసి ఈనెల 10వ తేదీన తన స్ప్లెండర్ బైక్ నెంబర్ ఏపీ 24ఆర్ 3353 గల ద్విచక్ర వాహనంపై వాళ్ల బంధువుల అంత్యక్రియ కార్యక్రమాలకు చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి వెళ్లి తిరిగి పంతంగి వస్తుండగా మార్గమధ్యలో సుమారు సాయంత్రం 5:15 గంటలకు సమయంలో చౌటుప్పల్ పట్టణ కేంద్ర పరిధిలోని శ్రీని కంపెనీ దగ్గరకు రాగానే బైకు టైరుకి బోయ సాయమ్మ చీర చుట్టుకుని రోడ్డుపై కింద పడిపోగా ఆమెకు తలకు, కుడి కాలుకు గాయాలు అయినట్లు తెలిపారు. ఆమె కుమారుడు బోయ బిక్షంకు కూడా తలకు, కుడి చేతికి గాయాలు కాగా అక్కడ ఉన్న స్థానికులు వెంటనే వారిని 108 లో చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు బోయ సాయమ్మను మెరుగైన చికిత్స కొరకు హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఈనెల 11 సోమవారం రాత్రి సుమారుగా 9 గంటల సమయంలో మరణించినట్లు తెలిపారు.మంగళవారం బోయ బిక్షం భార్య బోయా అరుణ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు.

## పూర్తిస్థాయిలో సాగునీటిని విడుదల చేయాలి

మాజీ మంత్రి శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**నల్లగొండ ఆగస్టు 12 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకల్లు జగదీశ్ రెడ్డి మాట్లాడారు నాగార్జునసాగర్ నుంచి వందల టీఎంసీ ల నీరు సముద్రంలో కలుస్తున్న జిల్లాలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నాయి ఏ ఎం ఆర్ పి కింద చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందడం లేదు జిల్లా మంత్రులకు ఉత్తమ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గార్లకు చిత్తశుద్ధి లేదు ఆంధ్రకి నీళ్లు వదిలేంత ఆత్రుత జిల్లాలో రైతులకు నీళ్లు ఇవ్వాలనే తపన లేదు
మా పాలనలో వరుసగా 8 ఏళ్లు చెరువులు నిండుగా ఉంచి ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చాం ఫ్ట్ కింద 40 డిస్ట్రిబ్యూటరీల కింద 70 వేల ఎకరాలకు నీళ్లు అందించిన ఘనత దే కోమటిరెడ్డి మంత్రి అయిన తర్వాత మళ్లీ పొలాలు ఎండిపోతున్నాయి హెలికాప్టర్ల ఆర్భాటాలు కమిషన్ దందాలు తప్ప రైతుల పట్ల ప్రేమ లేదు ఆరోపణ గోదావరి నీటిని ఆంధ్రకు కట్టబెట్టే యత్నాలు జరుగుతున్నాయి రైతులు ధర్నా చేస్తే కేసులు పెట్టడం దుర్మార్గం కనీసం ఉదయ సముద్రం నింపని ప్రభుత్వం ఆత్మ విమర్శ కోమటిరెడ్డి ,ఉత్తమ్ ఇద్దరూ అసమర్థులే కృష్ణ జలకళ ఉన్నా జిల్లాలో చెరువులు ఎండిపోయి కనిపిస్తున్నాయి వెంటనే పూర్తిస్థాయిలో సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నల్గొండ గెస్ట్ హౌస్‌ను మంత్రి క్యాంపు ఆఫీస్‌గా మార్చడం దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. నల్గొండ ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసింది ప్రభుత్వమే కొనియాడారు. నలగొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శాసన మండలి సభ్యులు కోటిరెడ్డి మాజీ కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ పిచ్చయ్య, మాలే శరణ్య రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు నాగార్జున, అంబటి ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు


## హిందూ దేవాలయాలపై దాడులను సహించేది లేదు



రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి **గండిపేట్, : సూర్య ప్రతినిధి** హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను సహించేది లేదని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు డివిజన్ బీజేపీ నాయకులతో కలసి ఛలో బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయంకు బయల్దేరుతుండగా పోలీసులు ఆయనను అడ్డుకొని బలవంతంగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకుల ఆదేశాలతో పోలీసులు ఇలా దౌర్జన్యంగా బీజేపీ నాయకులను అడ్డుకొని హౌస్ అరెస్ట్ చేయడం సమంజసం కాదన్నారు. రాష్ట్ర ప్రజలందరూ అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మాజీ అధ్యక్షులు అడిగే జనార్ధన్, రావుల భాస్కర్, బబ్లూ, బుచ్చిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎన్ను శంకర్ రెడ్డి, పొప్పట్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# బిజినెస్

## నాలుగేళ్లలో రూ.4..48 లక్షల కోట్ల ఎన్‌పిఏలు రద్దు




గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల్లో రూ.4.48 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దు అయ్యాయి. అప్పులు తీసుకున్న సంస్థలు, వ్యక్తులు వడ్డీ లేదా మూలధనం చెల్లింపులను నిలిపివేస్తే.. వాటిని పారు బకాయిలు (ఎన్‌పిఎ)లుగా పరిగణిస్తారు. ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి ఇటీవల రాజ్యసభకు ఇచ్చిన సమాచారం ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) ఆర్థిక సంవత్సరం 2021-22 నుంచి 2024-25 మధ్య అత్యధికంగా రూ.80,197 కోట్ల ఎన్‌పిఎలను రద్దు చేసింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 68,557 కోట్లతో రెండవ స్థానంలో ఉండగా.. పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ. 65,366 కోట్లతో మూడవ స్థానంలో, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 55,279 కోట్లతో, కెనరా బ్యాంక్ రూ. 47,359 కోట్లతో, ఇండియన్ బ్యాంక్ రూ. 29,949 కోట్ల రద్దుతో వరుస స్థానాల్లో ఉన్నాయి. మొత్తం 12 ప్రభుత్వ బ్యాంకులు రూ. 4.48 లక్షల కోట్ల మొండి బాకీలను రద్దు చేశాయి. అయితే 2021 మార్చినాటికి ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో 9.11 శాతంగా ఉన్న మొండి బాకీలు.. 2025 మార్చి నాటికి 2.58 శాతానికి తగ్గాయి.

## అమెరికా నుంచి చైనాకు మళ్లీ శక్తిమంత చిప్‌లు



అమెరికా నుంచి చైనాకు అత్యాధునిక కంప్యూటర్ చిప్‌లను ఎగుమతి చేసే విషయంలో కీలక ముందడుగు పడింది. చైనాలో విక్రయాలపై తమకు వచ్చే లాభాల్లో ట్రంప్ సర్కారుకు 15% వాటా చెల్లించేందుకు అమెరికా చిప్ కంపెనీలైన ఎన్‌విడియా, ఏఎండీ అంగీకరించాయి. దీంతో చిప్ ఎగుమతులు తిరిగి ప్రారంభం కానున్నాయి. భద్రతా కారణాలను చూపుతూ చిప్ ఎగుమతులను అమెరికా నిలిపివేయగా.. ప్రతిగా చైనా అరుదైన ఖనిజాల ఎగుమతిపై ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో లాభాల్లో వాటా తీసుకుని చిప్‌ల ఎగుమతికి అమెరికా ప్రభుత్వం అంగీకరించడం గమనార్హం. చైనాకు అత్యాధునిక చిప్‌లను ఎగుమతి చేయడంపై బైడెన్ హయాంలో అమెరికా ఆంక్షలు విధించింది. దీంతో చైనా మార్కెట్ కోసం ఎన్‌విడియా అత్యాధునిక హెచ్20 చిప్‌లను రూపొందించింది. ట్రంప్ అధికారంలోకి వచ్చాక వాటిపైనా ఆంక్షలు విధించడంతో ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. ఫలితంగా ఎన్‌విడియా భారీగా ఆదాయం కోల్పోవాల్సి వచ్చింది. దీంతో ఎన్‌విడియా సీఈఓ జెన్‌సెన్ హువాంగ్ అటు వాషింగ్టన్‌తోనూ ఇటు బీజింగ్‌తోనూ సంప్రదింపులు జరిపారు. డొనాల్డ్ ట్రంప్‌తో గత వారం సమావేశం తర్వాత ఎన్‌విడియా చిప్‌ల ఎగుమతిపై కీలక ప్రకటన చేశారు.

# ఐసీఐసీఐ విషయంలో జోక్యం చేసుకోలేమన్న ఆర్‌బీఐ




బ్యాంకు పొదుపు ఖాతాల్లో కనీస సగటు బ్యాలెన్స్ (మినిమమ్ బ్యాలెన్స్) పరిమితిని నిర్ణయించుకునే స్వేచ్ఛ పూర్తిగా ఆయా బ్యాంకులకే ఉంటుందని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పష్టం చేశారు. ఈ విషయం తమ నియంత్రణ పరిధిలోకి రాదని ఆయన తేల్చిచెప్పారు. దేశంలోని రెండో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన ఐసీఐసీఐ, కొత్త ఖాతాదారులకు కనీస బ్యాలెన్స్ పరిమితిని భారీగా పెంచిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సోమవారం గుజరాత్‌లో జరిగిన ఒక ఆర్థిక సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ మల్హోత్రా, ఐసీఐసీఐ బ్యాంక్ కొత్త నిబంధనలపై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. 'కనీస బ్యాలెన్స్‌ను ఎంత ఉంచాలనేది బ్యాంకుల విచక్షణకే వదిలేశాం. కొన్ని బ్యాంకులు ఈ పరిమితిని రూ.10,000గా నిర్ణయిస్తే, మరికొన్ని రూ.2,000గా ఉంచాయి. చాలా బ్యాంకులు ఈ నిబంధనను పూర్తిగా తొలగించాయి కూడా,' అని ఆయన వివరించారు. ఐసీఐసీఐ బ్యాంక్ జారీ చేసిన కొత్త నిబంధనల ప్రకారం, ఆగస్టు 1 తర్వాత ఖాతా తెరిచిన వారు భారీ మొత్తంలో కనీస సగటు బ్యాలెన్స్‌ను పాటించాల్సి ఉంటుంది. మెట్రో, పట్టణ ప్రాంతాల కస్టమర్లు నెలకు సగటున రూ. 50,000 నిర్వహించాలి. సెమీ-అర్బన్ (పట్టణాలకు సమీప ప్రాంతాలు) కస్టమర్లు రూ. 25,000 పాటించాలి. గ్రామీణ ప్రాంతాల వారు రూ. 10,000 కనీస బ్యాలెన్స్ కలిగి ఉండాలి. అయితే, పాత కస్టమర్లకు మునుపటి నిబంధనలే వర్తిస్తాయి. మెట్రో, పట్టణ ప్రాంతాల్లో రూ.10,000, గ్రామీణ, సెమీ-అర్బన్ ప్రాంతాల్లో రూ.5,000గా పాత పరిమితులు కొనసాగుతాయి. కనీస బ్యాలెన్స్ పాటించని వారి నుంచి తగ్గిన మొత్తంలో 6% లేదా రూ. 500 (ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది) జరిమానాగా వసూలు చేస్తారు. అంతేకాకుండా, నెలకు మూడుసార్లు మాత్రమే ఉచితంగా నగదు డిపాజిట్ చేయవచ్చని, ఆ తర్వాత ప్రతి లావాదేవీకి రూ.150 ఛార్జీ విధిస్తామని బ్యాంక్ ప్రకటించింది. దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 2020లోనే కనీస బ్యాలెన్స్ నిబంధనను రద్దు చేసింది.

# అమెరికా కార్పొరేట్ దిగ్గజాలకు ఆర్థిక నష్టాలు!



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ మీద సుంకాల దాడి చేస్తున్న సంగతి విదితమే. అంతే కాకుండా భారత ఆర్థిక వ్యవస్థపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కొన్నిసార్లు భారతదేశాన్ని 'టారిఫ్ కింగ్' అంటూ పిలిచిన ట్రంప్.. మరికొన్నిసార్లు 'డెడ్ ఎకానమీ' అంటూ విమర్శలు గుప్పించారు. అయినా సరే రెండు దేశాల మధ్య వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు బలంగానే ఉన్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 131.84 బిలియన్ల డాలర్లకు చేరింది. ఇందులో భారత్ 86.51 బిలియన్ డాలర్ల విలువైన సరుకులు అమెరికాకు ఎగుమతి చేయగా..45.33 బిలియన్ డాలర్ల విలువైన సరుకులు దిగుమతి చేసుకుంది. భారతదేశం చేసిన ఎగుమతుల్లో ఔషధాలు, రత్నాలు, ఆభరణాలు, ఐటీ ఉత్పత్తులు ఉంటే, దిగుమతులు చేసుకున్న వాటిలో ముడి చమురు, బొగ్గు, విమాన భాగాలు ఉన్నాయి.అయితే ట్రంప్ కొత్తగా ప్రకటించిన 50 శాతం సుంకాలు విషయానికి వస్తే.. అందులో 25 అదనపు జరిమానాలు ఉన్నాయి. ఇవి భారత ఎగుమతులకు పెద్ద అడ్డంకి కావచ్చు. ముఖ్యంగా ఆయన తరచూ భారత్ రష్యాతో చమురు, ఆయుధాల వ్యాపారం చేస్తోందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ పరిస్థితిలో భారత్ కూడా ప్రతీకారం తీర్చుకువాలనుకుంటే ఈ అమెరికన్ కంపెనీలు పెద్ద ప్రమాదంలో పడతాయి. ఈ టాప్ కంపెనీలకు పరిమితులుతో పాటు సుంకాలు విధిస్తే ఆ కంపెనీలకే కాకుండా అమెరికా ఆర్థిక వ్యవస్థకు కూడా అది గట్టి షాక్ అవుతుంది. ఇంకా చెప్పాలంటే..అమెరికన్ కంపెనీలు భారత మార్కెట్‌లో ప్రతి రంగంలో గట్టిగా పాతుకు పోయాయి. ఈ-కామర్స్ నుంచి ఫాస్ట్ ఫుడ్, సాంకేతికత నుంచి బ్యాంకింగ్ వరకు అన్నింటిలో ఆ కంపెనీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. అమెజాన్ ఇండియా ఇప్పటికే దేశంలోని 97 శాతం పిన్‌కోడ్లను చేరుకుని దాదాపు ప్రతి ఇంటికి యాక్సెస్ సాధించింది. ఇక ఆపిల్ భారతదేశాన్ని ఐఫోన్‌ల కోసం వేగంగా పెరుగుతున్న మార్కెట్‌గా మలుచుకుంది. టెక్ దిగ్గజాలు గూగుల్, మైక్రోసాఫ్ట్ తమ డేటా సెంటర్లు, క్లౌడ్ సేవలు, సాఫ్ట్‌వేర్ లైసెన్సింగ్ ద్వారా విస్తారమైన ఆదాయం భారత్ నుంచి సంపాదిస్తున్నాయి.సోషల్ మీడియా రంగంలో దూసుకుపోతున్న ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, ట్విట్టర్ వంటి ప్లాట్‌ఫామ్‌లు కోట్లాది భారతీయుల రోజువారీ జీవితంలో భాగమైపోయాయి. భారత్ వీటికి ఏదైనా పరిమితి విధిస్తే.. నేరుగా ప్రకటనల ఆదాయంపై తీవ్ర ప్రభావం ఉంటుంది.

# స్పోర్ట్స్

## బ్రెవిస్ అజేయ శతకం.. ఆస్ట్రేలియాపై రికార్డు స్కోర్ బాదిన సఫారీలు

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేత దక్షిణాఫ్రి పొట్టి క్రికెట్‌లోనూ రికార్డులు తిరగరాస్తోంది. లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాను చిత్తు చేసి తొలిసారి ఐసీసీ టైటిల్ గెలుపొందిన సఫారీ టీమ్ ఈసారి ఆసీస్‌పైనే రికార్డు స్కోర్ బాదింది. టీ20ల చరిత్రలో అత్యధిక స్కోర్ నమోదు చేసింది మర్క్‌రమ్ బృందం. యువకెరటం డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసక శతకంతో చెలరేగగా 218 పరుగులు చేసింది ప్రొటీస్ టీమ్. గతంలో కంగారూ జట్టుపై 204 అత్యధికంగా ఉండేది. డార్విన్ మైదానంలో మంగళవారం జూనియర్ డివిలియర్స్ వీరకొట్టుడు కొట్టడంతో 9 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఈ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది. ఈ రోజుల్లో పొట్టి క్రికెట్‌లో రెండొందలు కొట్టడం సాధారణం అయిపోయింది. ప్రతి సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనైనా 200 ప్లస్ స్కోర్ నమోదవుతోంది. డబ్ల్యూటీసీ ఛాంపియన్ దక్షిణాఫ్రికా ఈసారి విధ్వంసక ఆటతో 218 రన్స్ బాదింది. బలమైన బౌలింగ్ లైనప్ కలిగిన ఆస్ట్రేలియాపై డెవాల్డ్ బ్రెవిస్ (125 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో కొండంత స్కోర్ చేసింది. దిగ్గజ బ్యాటర్ డివిలియర్స్‌ను తలపడించే ఆటతో ఈ యంగ్‌స్టర్ 56 బంతుల్లోనే 12 ఫోర్లు, 8 సిక్సర్లతో శతకగర్జన చేశాడు. ట్రిస్టన్ స్టబ్స్(31) మెరుపులు తోడవ్వడంతో ప్రొటీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి భారీ స్కోర్ చేసింది. గతంలో రెండు పర్యాయాలు కంగారూలపై రెండొందలు కొట్టింది దక్షిణాఫ్రికా. 2016లో జొహన్నెస్‌బర్గ్ మైదానంలో 204 -7, ఇదే గ్రౌండ్‌లో 2006లో 201-4 స్కోర్ బాదింది సఫారీ టీమ్.



## ఇయర్ ఫోన్స్ పెట్టుకోండి... వారిద్దరి సలహాల వల్లే..: యువీ

గెలిస్తే పొంగిపోవద్దు.. ఓటములకు కుంగిపోవద్దు.. గెలిచినపుడు ఆకాశానికి ఎత్తిన వాళ్లే.. కీలక సమయాల్లో ఓడిపోతే విమర్శలు, తిట్లతో ఆటగాళ్ల ఆత్మవిశ్వాసం అధఃపాతాళానికి జారుకునేలా చేస్తారు. అయితే, అలాంటపుడే రెట్టించిన ఆత్మవిశ్వాసంతో గోడకు కొట్టిన బంతిలా తిరిగి వస్తే.. సూపర్ కదా! 2011లో తాము కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నామని టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ అన్నాడు. వన్డే వరల్డ్‌కప్ టోర్నమెంట్లో తాము చేసిన తప్పిదాల వల్ల విమర్శల పాలయ్యామని.. అయితే, సచిన్ టెండుల్కర్ వాడ్‌కోచ్ గ్యారీ కిర్‌స్టన్ తమ స్ఫూర్తిదాయక మాటలతో ఆత్మవిశ్వాసం నింపారని తెలిపాడు.

**ఈసారి ఎలాగైనా కప్ గెలవాలి**

కాగా మహిళల ఐసీసీ వన్డే వరల్డ్‌కప్-2025కి ఈ ఏడాది శ్రీలంకతో కలిసి భారత్ ఆతిథ్యం ఇస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబరు 30- నవంబరు 2 వరకు జరిగే ఈ టోర్నీలో హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యంలోని భారత జట్టు ఈసారి ఎలాగైనా కప్ గెలవాలనే పట్టుదలతో ఉంది. మన మహిళల జట్టు ఇప్పటి వరకు ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా అందుకోలేదు. 2005, 2017 వన్డే వరల్డ్‌కప్ టోర్నీల్లో ఫైనల్ వరకు చేరినా రన్నరప్‌తోనే సరిపెట్టుకుంది. అయితే, ఈసారి పాత తప్పిదాలు పునరావృతం చేయకుండా గెలిచి తీరతామని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ధీమా వ్యక్తం చేసింది. ఈ మెగా టోర్నీ ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జరిగిన ఈవెంట్లో యువరాజ్ సింగ్ కూడా పాల్గొన్నాడు.




**అప్పుడు మాపై తీవ్ర వ్యతిరేకత**

ఈ సందర్భంగా భారత మహిళా క్రికెట్ జట్టులో ఆత్మవిశ్వాసం నింపేలా.. 2011 నాటి పరిస్థితుల గురించి యువీ పంచుకున్నాడు. "అప్పటికి ఏ క్రికెట్ జట్టు కూడా సొంతగడ్డపై ఐసీసీ ట్రోఫీని గెలవనే లేదు. అంతేకాదు 28 ఏళ్లుగా భారత్ మళ్లీ వరల్డ్‌కప్ దక్కించుకోలేదు. కాబట్టి అప్పుడు మా పరిస్థితి ఎలా ఉండి ఉంటుందో మీరు అర్థం చేసుకోవచ్చు. ఇంగ్లండ్‌తో మ్యాచ్ టై చేసుకున్నాం.. ఈ తర్వాత సౌతాఫ్రికాతో గెలిచే మ్యాచ్‌లో ఓటమిపాలయ్యాం. అప్పుడు మాపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది.

**టీవీ చూడొద్దు.. హెడ్‌ఫోన్లు ఆన్‌లో పెట్టుకోండి**

ఆ సమయంలో సచిన్ టెండుల్కర్, కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ చెప్పిన మాటలు నాకు ఇంకా గుర్తున్నాయి. 'మనం ఈ టోర్నమెంట్లో విజయం సాధించాలంటే ఈ పనులు తప్పక చేయాలి.. మొదటిది.. ఎవరూ కూడా టీవీ చూడొద్దు. అంతేకాదు.. ఎవరూ వార్తా పత్రికలు చదవొద్దు. అంతేకాదు గ్రౌండ్‌కు వెళ్లే సమయంలో మీ హెడ్‌ఫోన్లు ఆన్‌లో పెట్టుకోండి. కేవలం ఆట మీద మాత్రమే దృష్టి సారించండి. ఆ తర్వాత మళ్లీ డ్రెసింగ్‌రూమ్‌కు వెళ్లే సమయంలో హెడ్‌ఫోన్స్ ఆన్ చేసుకోండి.

**ధోని సేనదే ట్రోఫీ**

బయటి నుంచి వచ్చే మాటలను మీరు పట్టించుకోవద్దు. అలాంటపుడే మనం అనుకున్న ఫలితాన్ని రాబట్టగలుగుతాం' అని చెప్పారు" అని యువీ పేర్కొన్నాడు. ఇక దిగ్గజాల సూచనను పాటించిన ధోని సేన ఫైనల్‌కు చేరడమే కాదు.. శ్రీలంకను వాంఖడేలో ఓడించి నాటి వన్డే వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకుంది కూడా!!.. నాటి ఈ టోర్నీలో యువీ ఆద్యంతం అద్భుతంగా ఆడి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నాడు.

## టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర




డిజిటల్ వీక్షణకు సంబంధించి టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించబడింది. భారత్, ఇంగ్లండ్ మధ్య టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ-2025లో భాగంగా జరిగిన చివరి టెస్ట్ మ్యాచ్‌ను (చివరి రోజు ఓ దశలో) ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా రికార్డు స్థాయిలో 13 మిలియన్ మంది వీక్షించారు. డిజిటల్ వీక్షణలో ఇది ఆల్‌టైమ్ రికార్డు. గతంలో ఏ టెస్ట్ మ్యాచ్‌కు ఒకేసారి ఇంత వ్యూయర్‌షిప్ దక్కలేదు. ఈ మ్యాచ్ డిజిటల్ వ్యూయర్‌షిప్ రికార్డులను తిరగరాసింది. నరాలు తెగే ఉత్కంఠ మధ్య సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ ఇంగ్లండ్‌ను 6 పరుగుల స్వల్ప తేడాతో ఓడించి 5 మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో డ్రా చేసుకుంది. చివరి రోజు (ఆగస్ట్ 4) ఇంగ్లండ్ గెలుపుకు 35 పరుగులు అవసరమైన దశలో (చేతిలో 4 వికెట్లు ఉండగా) భారత పేసర్ మహ్మద్ సిరాజ్ అద్భుతం చేశాడు. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డి (3 వికెట్లు తీసి) టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

**రికార్డులు బద్దలు**

టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ-2025లో ఒక్కో మ్యాచ్ ఒక్కో ప్రత్యేక అనుభూతిని మిగిల్చింది. ఈ సిరీస్‌లోని ఐదు మ్యాచ్‌లు చివరి రోజు వరకు ఉత్కంఠగా సాగాయి. టెస్ట్ క్రికెట్‌లో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ రాలేదు. దీన్ని బట్టి చూస్తే భారత్, ఇంగ్లండ్ మధ్య పోటీ ఏ రేంజ్‌లో సాగిందో ఇట్టే అర్థమవుతుంది. నువ్వా-నేనా అన్నట్లు సాగిన ఈ సిరీస్‌ను విశ్వవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు వేర్వేరు మాధ్యమాల ద్వారా రికార్డు స్థాయిలో వీక్షించారు. డిజిటల్‌కు సంబంధించి ఈ సిరీస్ ఆల్‌టైమ్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ సిరీస్‌ను జియో హాట్‌స్టార్ ద్వారా 170 మిలియన్లకు పైగా వీక్షించారు. డిజిటల్ ప్లాట్‌ఫాం చరిత్రలో ఏ టెస్ట్ సిరీస్‌ను ఇంత మంది వీక్షించలేదు. డిజిటల్‌లో అత్యధిక రీచ్‌ను దక్కించుకున్న సిరీస్‌గా టెండూల్కర్-ఆండర్సన్ ట్రోఫీ-2025 చరిత్రలో నిలిచిపోతుంది.



# 'కోర్ట్' శ్రీదేవికి పెళ్లయిపోయిందా? ఇది అసలు నిజం



ఈ ఏడాది వచ్చిన హిట్ సినిమాల్లో 'కోర్ట్' ఒకటి. తక్కువ బడ్జెట్‌తో తీసిన ఈ చిత్రం శ్రీదేవి అనే అమ్మాయి మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఇప్పుడు అదే ఊపులో తమిళంలో ఒకటి, తెలుగులో ఒకటి రెండు చిత్రాలు చేస్తోంది. కొన్నిరోజుల క్రితమే సొంతంగా కారు కూడా కొనుక్కుంది. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో బాగానే వైరల్ అయ్యాయి. ఇప్పుడు ఏకంగా ఈమెకు పెళ్లయిపోయిందనే టాక్ వినిపిస్తుంది. ఇంతకీ ఏంటి విషయం? శ్రీదేవి.. రీసెంట్‌గానే రాఖీ పండగని సెలబ్రేట్ చేసుకుంది. తన సోదరుడి చేతికి రాఖీ కట్టింది. ఆ వీడియోని తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. అయితే నెటిజన్లు ఈ వీడియో చూసి ఊరుకోకుండా.. ఈమె మెడలో పసుపు తాడు ఉందేంటి అని మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. ఏంటి ఈమెకు పెళ్లయిపోయిందా? ఇదెప్పుడు జరిగిందా? అని చాలా డిస్కషన్ నడుస్తోంది. అయితే అసలు సంగతి ఇది కాదు. రాఖీ పండగ శనివారం కాగా.. అంతకు ముందు రోజు తెలుగు రాష్ట్రాల్లో శ్రావణ శుక్రవారం సందడి కనిపించింది. అలా శ్రీదేవి ఇంట్లో కూడా వరలక్ష్మీ వ్రతం చేసుకున్నారు. ఈ పూజ తర్వాత పసుపు తాడుకి కట్టిన కాసు(కాయిన్) మెడలో వేసుకుంది. అయితే దీన్ని తాళిబొట్టుగా పొరబడిన నెటిజన్లు.. పెళ్లయిపోయిందా అని కామెంట్స్ పెడుతున్నారు. ఇది అసలు సంగతి!



# ఎన్టీఆర్ విలన్ కాదా.. వార్2లో మరో స్టార్ విలన్.?

అగ్రనటులు ఎన్.టి.ఆర్, హృతిక్ రోషన్ కలిసి నటించిన 'వార్ 2' సినిమా మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా.. ఈ సినిమాతో ఎన్టీఆర్ బాలీవుడ్‌లోకి అడుగుపెడుతున్నాడు. అయితే ఈ సినిమాలో ఎన్టీఆర్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించబోతున్నట్లు అందరూ అనుకుంటున్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హృతిక్‌తో కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ విలన్ అని అనుకున్నారు. కానీ తారక్ కూడా మంచి షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. అలాగే ఈ చిత్రంలో ప్రధాన విలన్ పాత్రలో 'యానిమల్' సినిమాతో సంచలనం సృష్టించిన బాబీ డియోల్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే నందమూరి అభిమానులకు పండగే అని చెప్పవచ్చు. ఇన్నిరోజులు తారక్ విలన్ అని నిరాశలో ఉన్న అతడి అభిమానులు ఈ వార్తతో ఊపిరి పీల్చుకుంటున్నారు. అయితే దీనిపై క్లారిటీ రావాలంటే సినిమా వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.



# అజయ్ దేవ్‌గన్ పిలిస్తేనే వచ్చాడు

## ధనుష్‌తో రిలేషన్‌షిప్ వార్తలపై మృణాళ్ ఠాకూర్

తెలుగు, తమిళంతోపాటు హిందీ భాషల్లో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న స్టార్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటారు మృణాళ్ ఠాకూర్, ధనుష్. ఈ ఇద్దరు ప్రస్తుతం తమ తమ సినిమాలతో బిజీగా ఉన్నారని తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ కొన్ని రోజులుగా నెట్టింట పుకార్లు షికారు చేస్తున్నాయి. కొందరు సోషల్ మీడియా యూజర్లు ఏకంగా మృణాళ్ ఠాకూర్ %వాజూశేఅటఎ% మ్యూజిక్ ప్లేలిస్టును వీరిద్దరి లిలేషన్‌షిప్‌కు సాక్ష్యంగా చూపిస్తూ కామెంట్స్ చేస్తున్నారు. ఈ వార్తలపై ఫైనల్‌గా మృణాళ్ ఠాకూర్ స్పందించింది. కోలీవుడ్ మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో డేటింగ్ వార్తలపై స్పష్టత ఇచ్చింది. తనపై వస్తున్న పుకార్ల గురించి తెలుసునన్న మృణాళ్ ఠాకూర్.. ఆ పుకార్లు చాలా ఎంటర్‌టైనింగ్‌గా, నవ్వొచ్చేలా ఉన్నాయని చెప్పింది. 'మేమిద్దరం స్నేహితులం. ధనుష్ నాకు మంచి స్నేహితుడు. కేవలం అజయ్ దేవ్‌గన్ ఆహ్వానించడం వల్లే సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో పాల్గొన్నాడని.. ధనుష్‌కు తాను ఇన్విటేషన్‌ను పంపలేదని స్పష్టం చేసింది మృణాళ్ ఠాకూర్. ఎవరూ కూడా ఆ విషయాన్ని అపార్థం చేసుకోవద్దని' చెప్పింది. ఈ కామెంట్స్‌తో ఇద్దరి మధ్య ఎలాంటి రిలేషన్‌షిప్ లేదని క్లారిటీ ఇచ్చేసింది మృణాళ్ ఠాకూర్. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్ డెకాయిట్ సినిమాలో నటిస్తోంది. దీంతోపాటు హిందీలో మూడు సినిమాలు, తెలుగులో మరో మూవీ చేస్తోంది. ఇటీవలే కుబేర సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ధనుష్.. ప్రస్తుతం ఇడ్లీ కడైతోపాటు పలు సినిమాలను లైన్‌లో పెట్టాడు. ధనుష్, ఆనంద్ ఎల్ రాయ్ కాంబోలో వస్తోన్న తేరే ఇష్క్ మే మూవీ షూటింగ్ ముగింపు పార్టీలో మృణాళ్‌ఠాకూర్ కనిపించడంతో మొదటిసారి ధనుష్‌తో ఈ భామ రిలేషన్‌షిప్‌లో ఉన్నట్టు వార్తలు తెరపైకి చ్చాయి. అయితే మరోసారి సన్నాఫ్ సర్దార్ 2 ఈవెంట్‌లో ధనుష్ కనిపించడంతో ఆ పుకార్లు మరోసారి హల్ చల్ చేశాయి.




# కింగ్డమ్'తో ఆకట్టుకున్నాడు.. ఇప్పుడు ఇలా

ప్రస్తుతం రాజమౌళితో సినిమా చేస్తున్న మహేశ్ బాబు.. ఆ బిజీలో ఉన్నాడు. మరోవైపు నిర్మాతగా కొత్త మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఈ మేరకు డీటైల్స్ బయటపెట్టారు. 'కేరాఫ్ కంచరపాలెం' ఫేమ్ వెంకటేశ్ మహా చాన్నాళ్ల తర్వాత మళ్లీ దర్శకత్వం చేస్తున్నాడు. ఇంతకీ ఈ మూవీ సంగతేంటి? హీరో ఎవరు? టాలీవుడ్‌లో హీరో కమ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా గుర్తింపు తెచ్చుకున్న సత్యదేవ్.. ఇటీవలే 'కింగ్డమ్'లోనూ హీరోకి సరిసమానంగా ఉండే నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలో ఆకట్టుకున్నాడు. ఇప్పుడు వెంకటేశ్ మహా దర్శకత్వంలో కొత్త సినిమా చేయబోతున్నాడు. దీనికి 'రావు బహదూర్' అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు ఫస్ట్ లుక్ కూడా వదిలారు. సత్యదేవ్.. 'రావు బహదూర్' ఫస్ట్ లుక్ పోస్టర్‌లో డిఫరెంట్‌గా కనిపించాడు. చెప్పాలంటే గుర్తుపట్టడం చాలా కష్టం. ముసలి రాజు గెటప్‌లో అస్సలు గుర్తుపట్టలేనట్లు ఉన్నాడు. 'అనుమానం పెనుభూతం' అనే ట్యాగ్ లైన్‌తో ఈ మూవీ తీస్తున్నారు. వచ్చే ఏడాది వేసవిలో రిలీజ్ చేస్తున్నట్లు కూడా ప్రకటించేశారు. గతంలో సత్యదేవ్-వెంకటేశ్ మహా 'ఉమామహేశ్వర ఉగ్రరూపశ్య' అనే మూవీ చేశారు. కాకపోతే అది రీమేక్. ఇప్పుడు ఒరిజినల్ కంటెంట్‌తో వస్తున్నారు. ఈసారి ఏం మ్యాజిక్ చేస్తారో చూడాలి?

# జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ యువ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి' ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే పంజాబీ, మలయాళీ ప్రేమకథాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఆకట్టుకుంటున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ చిత్రంలో సంజయ్ కపూర్, మంజ్యోత్ సింగ్, రెంజి పనీకర్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.